

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 10, డిసెంబర్ 2025 | 16 పేజీలు



# మొదటి విడత ప్రచారానికి.. తెర

**పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు**

- నల్లగొండ జిల్లాలో 14 మండలాలు, సూర్యాపేట జిల్లాలో 8 మండలాల్లో పోలింగ్
- నేడు పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్
- పోలింగ్ నిర్వహణకు ఐదంచెల భద్రత
- సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

2 లో..

గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత ప్రచారానికి మంగళవారం తెరపడింది. నల్లగొండ జిల్లాలో 14 మండలాల్లో సూర్యాపేట జిల్లాలో 8 మండలాల్లో ఈ నెల 11న పోలింగ్ జరగనుంది. నేడు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అందజేయనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఒకవైపు జిల్లా కలెక్టర్లు మరోవైపు ఎస్పీలు ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలకు సంబంధించి సిబ్బందికి నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయంలో ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి సమక్షంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నల్లగొండ జిల్లాలోని చండూరు, చిట్యాల, గట్టుపల్, కనగల్, కట్టంగూర్, కేతేపల్లి, మర్రిగూడ, మునుగోడు, నకిరేకల్, నల్లగొండ, నాంపల్లి, నార్కెట్పల్లి, శాలిగౌరారం, తిప్పర్తి మండలాలలోని 2870 పోలింగ్ కేంద్రాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకుగాను పిఒ, ఒపిఒలు రెండవ ఓ పి ఓ లు కలుపుకొని 7892 మందిని పోలింగ్ విధులు నిర్వహించేలా రాండ్మైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిఒలు 3444, ఒపిఒలు 4448 ఉన్నారు. మంగళవారము కనగల్ మండల పరిషత్తు కార్యాలయంలో



2 లో..

## పేలిన బాలాజీ లైట్ వెయిట్ బ్రిక్స్ యూనిట్ లోని..

# పీడన ఫోమ్ ట్యాంక్

- ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు
- గ్రామాలకు దగ్గర ఉన్న బ్రిక్స్ కంపెనీ మూసివేయాలని ప్రజానాయకులు డిమాండ్
- కంపెనీపై కలెక్టర్ కు ఫిర్యాదు

**చివ్వెంల, డిసెంబర్09, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మంగళవారం తెల్లవారుజామున భారీ పేలుడు సంభవించింది. బాలాజీ లైట్ వెయిట్ బ్రిక్స్ యూనిట్ లోని పీడన ఫోమ్ తయారీ ట్యాంక్ ఒక్కసారిగా పేలిపోయింది. ఈ ప్రమాదం ఉదయం 6 గంటల సమయంలో జరిగిందని స్థానికులు తెలిపారు. పేలుడు శబ్దం భారీగా ఉండడంతో సమీపంలోని బీబీగూడెం, మున్యా నాయక్ తండా ప్రజలు ఉలిక్కిపడి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కొద్దిసేపటికే ప్రజలు తండోపతండాలుగా ఘటన స్థలానికి చేరుకున్నారు.

పేలుడు తీవ్రతకు సంకేతంగా, కిలోమీటర్ దూరం వరకు ట్యాంక్ శకలాలు చెల్లాచెదురయ్యాయి. అంతేకాక, ట్యాంకర్లోని



2 లో..

## మొదటి విడత ఎన్నికలకు

# ఏర్పాట్లు పూర్తి చేయాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025 లో ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల సంఘం కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సాధారణ, వ్యయ పరిశీలకులు, జిల్లా పంచాయతీ అధికారులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలు, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఓటర్ల ప్రభావిత అంశాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ... పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడతలో రాష్ట్రంలోని 3 వేల 834 గ్రామపంచాయతీ సర్పంచ్, 27 వేల 628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు 37 వేల 562 పోలింగ్ కేంద్రాలలో 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు

## మొదటి విడత ప్రచారానికి తెర

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను పోలింగ్ బాక్స్ లను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రం వారీగా మెటీరియల్ను వేరుచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా నల్లగొండ మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కూడా సందర్శించారు. ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన సామాగ్రి సమయానికి అందించేందుకు ప్రత్యేక డెస్కు ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. పోలింగ్ మెటీరియల్ కు సంబంధించి ప్రతి బండిల్ పై సీల్ చేసి సంతకాలు పెట్టాలన్నారు. సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాలలో 159 గ్రామపంచాయతీల సర్పంచులకు, 1442 వార్డులకు ఈనెల 11న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ప్రచారానికి తెరపడింది. మొదటి విడతలు తుంగతుర్తి, మద్దిరాల, నాగారం, జాజిరెడ్డిగూడెం, నూతనకల్, తిరుమలగిరి, సూర్యాపేట, ఆత్మకూర్ ఎస్ మండలాలలో మొదటి విడత పోలింగ్ జరుగుతుంది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల్లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు పోలింగ్ సామాగ్రి చేరింది. సిబ్బందికి రెండు విడతల్లో శిక్షణ ఇచ్చారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుంది. నేడు ఉదయం 10 గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద సిబ్బంది పోలింగ్ మెటీరియల్ తీసుకుంటారు. ఆ తర్వాత పోలీసు బందోబస్తు నడుమ పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారు. సూర్యాపేట జిల్లాలో 1500 మంది సిబ్బందితో మొదట విడత ఎన్నికలకు ఐదు అంచల భద్రతను ఏర్పాటు చేశామని ఎస్పీ నరసింహ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని ఎస్పీ సూచించారు. ఓటర్లు కాని వారు జిల్లాలోని పోలింగ్ జరిగే ఎనిమిది మండలాలలో ఉండవద్దన్నారు. వరుస క్రమంలో నిలబడి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా గుమి కూడ వద్దన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఆన్లైన్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. విజయోత్సవ ర్యాలీలకు బాణాసంచా కాల్చడం డీజే లకు అనుమతి లేదన్నారు. 18 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒక కార్డు తప్పనిసరిగా చూపించాలన్నారు. కార్యకర్తలు అభ్యర్థులు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయవద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారము నిర్వహించవద్దని సూచించారు. దొంగ ఓట్లు వేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని 23 మండలాలలో 170 సమస్య ఆత్మక గ్రామాలుగా గుర్తించామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో పాత కేసులలో ఉన్న 1284 మందిని ముందస్తు బైండోవర్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. 136 కేసుల్లో 9.50 లక్షల విలువైన 1425 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు. 53 లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బలగాలు స్ట్రైకింగ్ ఫోర్స్ స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ రూట్ మొబైల్స్ సిబ్బంది విధుల నిర్వహణలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ ను జిల్లా పరిశీలకులు రవి నాయక్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సందర్శించారు. పలు సూచనలు ఇచ్చారు. నేడు మరోసారి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించనున్నారు. ఈనెల 11న మొదటి విడత పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పేర్కొన్నారు. సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపేందుకు వాహనాలను ఏర్పాటు చేసి రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలును ఏర్పాటుచేసి ప్రత్యేక నిఘా ఉంచారు. జిల్లాలో మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముది నికి వివరించారు.

## పేలిన బాలాజీ లైట్ వెయిట్ బ్రిక్స్ యూనిట్ లోని పీడన ఫోమ్ ట్యాంక్

(మొదటి పేజీ తరువాయి..)

ఒక భాగం ఎస్ఆర్ఎస్పీ కాలువ సమీపంలో పడిపోవడం ప్రజలను మరింతగా ఆశ్చర్యానికి గురిచేసింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు ప్రారంభించారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ట్యాంకర్ పక్కనే ఉన్న రోడ్డు పై నిత్యం వందలాది మంది ప్రయాణం చేస్తుంటారు. పేలుడు ఆ సమయంలో కాకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు భావిస్తున్నారు. తహసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సంఘటన స్థలాన్ని స్థానిక తాసిల్దార్ చంద్రశేఖర్ పరిశీలించి,మాట్లాడుతూ టీబీ గూడెం గ్రామం రెవెన్యూ పరిధిలో ఉన్న బాలాజీ లైట్ వెయిట్ బ్రిక్స్ నందు జరిగిన ప్రమాదం గురించి పరిశీలించడం జరిగింది అట్టి ప్రమాద సమయంలో సంఘటన స్థలంలో, ఎవరు లేక పోవడం వలన ,ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు ఇటువంటి, నంష్టనలు మళ్ళీభవిష్యత్తులో పునరవృతం కాకుండా తగు రక్షణ చర్యలు మరియు జాగ్రత్తలు తీసుకోవలసినదిగా, యాజమాన్యంవారిని, ఆదేశించడం జరిగినది, అని తెలిపారు. బాలాజీ లైట్ వెయిట్ బ్రిక్స్ పరిశ్రమ మూసివేయాలి .భాషిపంగు సునీల్.టీబీగూడెం సమీపంలో గల బాలాజీ లైట్ వెయిట్ బ్రిక్స్ లో జరిగిన భారీ పేలుడు పై, మరియు పరిశ్రమల నియమ, నిబంధనల పాటించటం అన్ని రకాల అనుమతుల పై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని,సూర్యాపేట ఖమ్మం రహదారి పక్కన టీబీగూడెం సమీపంలో గల బాలాజీ లైట్ వెయిట్ బ్రిక్స్ లో ఈరోజు భారీ పేలుడు సంభవించి , పరిశ్రమలో ని ట్యాంక్ పేలి, ఆ పేలిన పరికరాలు చుట్టూ సుమారు 300 మీటర్లు దూరం వరకు ఎగిరి పడ్డాయి. ఈ పరిశ్రమకి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పరిశ్రమల అన్ని రకాల నియమ నిబంధనల పాటిస్తుందా. లేదా అన్ని రకాల అర్మిష న్స్ ఉన్నాయా. లేకుండానే ఈపరిశ్రమనిర్వహిస్తున్నారా.అనే అంశాల పై ప్రభుత్వ ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేయాలనీ, చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు చివ్వేంల మండల తహసీల్దార్ గారికి చివ్వేంల మండల తెలంగాణ యువజన సంఘము అధ్యక్షులు చెరుకు నగేష్ తో కలిసి రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్ వినతి పత్రం అందించారు.సమీపంలో, ప్రజల నివాసాల పక్కనే ఉండి, నిర్ల క్ష్య పూరిత యాజమాన్యం వలన కార్మికుల మరియు నిత్యం రద్దీ గా ఉండే రహదారి పై ప్రయాణం చేసే ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు ఉన్నందున బాలాజీ లైట్ బ్రిక్స్ ని వెంటనే మూసివేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్, చివ్వేంల మండల అధ్యక్షులు చెరుకు నగేష్ డిమాండ్ చేసారు. కలెక్టర్ కు పిర్యాదు బాలాజీ లైట్ వేట్ బ్రిక్స్ లో భారీ పేలుడు,తెల్లవారుజామున 6:00 నిమిషాలకు పేలిన పీడన ఫోమ్ ట్యాంక్బాలాజీ లైట్ వెయిట్ బ్రిక్స్ ఇండస్ట్రీని ఇక్కడ నుండి తక్షణమే నిలిపి వేయాలని కలెక్టర్ గారికి పిర్యాదు చేసిన లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరవత్ బాలు నాయక్ బానోత్ సురేష్ నాయక్ మరియు మున్య నాయక్ తండా నాయకులుమున్యా నాయక్ తండా కు చెందిన కొంత మంది కార్మికులు ప్రాణాపాయస్థితి నుండి బయట పడ్డారు ,కలెక్టర్ దయచేసి తక్షణమే బాలాజీ లైట్ వెయిట్ బ్రిక్స్ వెంటనే నిలిపి వేయాలని అన్నారు.

# మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

వినియోగించుకోనున్నారని తెలిపారు. సర్పంచ్ స్థానానికి 12 వేల 960 మంది, వార్డు సభ్యుల స్థానానికి 65 వేల 455 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సమయాలలో జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ వీసీ లోజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ.. జిల్లాలో మొదటి విడత ఎన్నికలు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది కి శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా మండల కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేలా పర్యవేక్షి ంచడం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, ఎక్సపెండిచర్ పరిశీలకులు శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయాలపై తాత్కాలిక నిషేధం

**జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షి కంగా జరుగేలా జిల్లా వ్యాప్తంగా మద్యం విక్రయాలపై తాత్కాలిక నిషేధం విధిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం, ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సమయాల్లో పోలీస్, ఎక్సైజ్, ఆదాయ శాఖలతో సమన్వయం చేసుకుని సంబంధితా మండలాల్లోని బార్లు, రెస్టారెంట్లు, కల్లు దుకాణాలు మూసిపెట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.జిల్లాలో మూడు విడతలుగా మద్యం దుకాణాలు మూసివేతకు తీసుకున్న నిర్ణయాలను కలెక్టర్ వివరించారు.ఫేజ్ – I ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, ఆత్మకూర్ (ఎం), బొమ్మలరామారం, తుర్కపల్లిబుధవారం సాయంత్రం నుంచి రేపు సాయంత్రంకౌంటింగ్ ముగిసే వరకు,ఫేజ్ – IIలో భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట మండలాల్లో ఈనెల 12 సాయంత్రం 5.00 గంటల నుంచి14న జరిగే పోలింగ్, కౌంటింగ్ ముగిసే వరకుఫేజ్ – IIIలో చౌటుప్పల్, నారాయణపూర్, అడ్డగూడూర్, మోత్కూర్, గుండాల, మోటకొండూర్ మండలాల్లో డిసెంబర్ 15 సాయంత్రం 5.00 గంటల నుంచి17పోలింగ్ కౌంటింగ్ ముగిసే వరకు మద్యం షాపులను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఈ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం చోటుచేసుకోకుండా పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖలు కఠినమైన పర్యవేక్షణ చేపడతాయని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలు చోటు చేసుకుంటే, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తొలి విడతకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడి**

కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

జిల్లాలో తొలి విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 320 పోలింగ్ స్థానాలలోని 1510 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారుగా 1700 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 1510 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు723, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు157, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు24, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు16, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు590 లను గుర్తించినట్లు తెలిపారు.ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు,సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

.... ఎస్ ఐ ముత్యాల రామూర్తి

**చింతపల్లి డిశంబర్ 9 ప్రభాత వార్త:** ఈ నెల 17 న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని చింతపల్లి ఎస్ ఐ ముత్యాల రామూర్తి అన్నారు. మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం తో పాటు కుర్మ పల్లి గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రజల ఓటు హక్కు వినియోగం, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు వాటి అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. గ్రామ మొదటి పౌరుడిని ఎన్నుకునే బాధ్యత గ్రామంలో ఉన్న ప్రతి ఓటరుకు ఉందన్నారు. ఈ ఎన్నికల్లో సరైన అభ్యర్థి, తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. నేరాలు జరగకుండా నిరోధించటమే పోలీసుల లక్ష్యమన్నారు. ఒక్క రోజు ఎన్నికల్లో జరిగే పోలింగ్ వ్యవహారంలో స్నేహపూరిత వాతావరణాన్ని చెడగొట్టొద్దని సూచించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం, మాంసం, నగదు, ఆభరణాలతో మభ్యపెడితే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు పోస్టులు పెడితే, ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని, గ్రూప్ అడ్మిన్ బాధ్యత



ఉంటుందని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఘర్షణలు రాజకీయ కొట్లాటలు దాడులు ప్రతి దాడుల సంస్క తి విడనాడి, ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా ప్రతి ఒక్కరు వినియోగించుకుంటూ ప్రస్తుత ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు గ్రామ ప్రజలు ఓటర్లు అధికారులకు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు, ఎన్నికల సమయంలో రాజకీయ ఘర్షణలు కొట్లాటలో వల్ల సాధించేది ఏమీ లేదని విలువైన జీవితాన్ని చేజేతులారా నాశనం చేసుకోవద్దని సూచించారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ సయమనం పాటిస్తూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# నేరాలు-దారుణాలు

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

**చింతపల్లి డిశంబర్ 9ప్రభాత వార్త:**

మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునుకుంట్ల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకు కట్ పాఠశాలలో పండ్ల పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతి గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని గెలుపు కోసం కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. తెలంగాణను ఇచ్చిన నాయకురాల్ని సోనియమ్మను తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ తమ హృదయాలలో నిలుపుకుంటారన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి మాట నిలబెట్టి రాష్ట్రాన్ని అందించిన ఆమె సేవ మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షలు కొద్దుటి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్కనగొని మల్లయ్య, ముద్దం మల్లేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కణమోని శివ, వైపాక జంగయ్య, శంకర్, రవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాభివృద్దే లక్ష్యం....

....సుమిత రఘుమారెడ్డి



**చింతపల్లి డిశంబర్ 9 ప్రభాత వార్త :** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల సహ కారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చుతానని మల్లారెడ్డి పల్లి గ్రామ నూతన సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా నల్ల సుమిత రఘుమారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ తో పాటు గ్రామంలో 8 వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చాలా ఏళ్ల తర్వాత మల్లారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గ్రామ ప్రజలంతా సంతోషం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా నూతన గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమా రెడ్డి మాట్లాడుతూ.. దేవరకొండ నియోజకవర్గం లో అన్ని గ్రామాలకంటే మల్లారెడ్డి పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దల సమక్షంలో తమపై నమ్మకం తో సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేసినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయనన్నారు. ఎన్నికకు సహకరించిన గ్రామపెద్దలకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు గ్రామ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. నూతన గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో నూతన పాలకవర్గానికి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## సోనియాగాంధీది త్యాగాల కుటుంబం

**మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్**

మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు నల్గొండ టౌన్ డిసెంబర్ 09, ప్రభాతవార్త: నల్లగొం డ ఎఐసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీది త్యాగాల కుటుంబం అని నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అన్నారుమంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ అగ్ర నాయకురాలు ఏఐసీసీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ 79వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని పదవిని సైతం చేపట్టే అవకాశం ఉన్న సోనియా గాంధీ కుటుంబం ఆ పదవిని తృణపాయంగా వదులుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, బొజ్జ శంకర్, ఇంతియాజ్, కాంగ్రెస్ నాయకులు ఇటికాల శ్రీనివాస్, నల్లగొండ అశోక్, కాశీరాం, పెరిక చిట్టి, నాగరాజు, యాదగిరి, ఎగ్గడి సుజాత, సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి వదిలిన బాణం బద్దం రజిత సుధీర్

డిసెంబర్ 9 ప్రభాత వార్త తిప్పర్తి



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ నుంచి వదిలిన బాణం బద్దం రజిత సుదీర్ అని మాజీజిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం రామ్ రెడ్డి అన్నారు. తిప్పర్తి మోడల్ గ్రామపంచాయతీగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసి తీరుతారని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో పాటు. నూకల వారు కూడా సిసి రోడ్డు మరియు డాంబర్ రోడ్డు మరమతులతో పాటు. కమ్యూనిటీ హాలుకు హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు అంతేకాకుండా తిప్పలమ్మ గూడెంలో రామాలయం దేవాలయానికి ప్రభుత్వం నుంచి 60 లక్షల నిధులు మంజూరుకు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు అదే కాకుండా సైదుబాయి గూడెం. చిన్నాయిగూడెం గ్రామాల అభివృద్ధిపై పూర్తి సహకారం ఉంటుందని త్వరలో పనులు జరుగుతాయని మంత్రి తెలిపినట్టు అన్నారు. తిప్పర్తి కేంద్ర అభివృద్ధికి 50 కోట్లు మంజూరు చేసి తిప్పర్తి రుణం తీసుకుంటానని మంత్రి గత మూడు రోజుల క్రితం ఆమె ఇచ్చారని ప్రజలకు గుర్తు చేశారు గ్రామపంచాయతీ సర్పంచు అభ్యర్థిని శ్రీమతి బద్దం రజిత సుధీర్ గారి గెలుపు కొరకు.... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాదిమంది యువకులు బైకులతో పాత గ్రామపంచాయతీ, మజీదు, పాత తిప్పర్తి, సైదు బావి గూడెం, తిప్పలమ్మ గూడెం నుంచి తిప్పర్తి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం తిప్పర్తి బస్టాండ్ సెంటర్ లో బహిరంగ సభ నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి వక్తలు ప్రసంగించారు. బద్దం సుధీర్ గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న తిప్పర్తి అభివృద్ధి, సామాజిక సేవను గుర్తించి గెలిపించవలసిందిగా కోరారు. ఉన్నత విద్యావంతురాలైన రజితను గ్రామ ప్రథమ పౌరురాలిగా ఎన్ని కోవాలని సూచించారు. గురువారం నాడు జరగనున్న పోలింగ్ లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి శ్రీమతి బద్దం రజిత సుధీర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో బద్దం రజిత సుధీర్ గ్రామ అభివృద్ధి కి విశేష కృషి చేయగలరని అన్నారు. నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, దీదిది అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గుండా సత్యనారాయణ, చింతకుంట్ల రవీందర్ రెడ్డి, రొట్టెల రమేష్, జాకటి మోష, మాజీ ఎంపీటీసీలు కిన్నర అంజి, పల్లె ఎల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం ప్రశాంత్, కుక్కల రమేష్ రెడ్డి, చెరువుపల్లి రాము, గుండు శ్రీను, తండు సతీష్, గుండెబోయిన సైదులు, నలపరాజు శ్రీను, వంగూరి గిరి, జాకటి భాస్కర్, సోమరాజు ఎల్లంపల్లి రాజయ్య, నరేందర్, గౌస్, బాబర్, సోహెల్, ఊదరి రవి, జాకటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**గ్రామాలలో ఈ నెల 18 వరకు ఎన్నికల కోడ్ అమలు**

**కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్**



**పెద్ద అడిశర్లపల్లి, 09 డిసెంబర్ ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ కు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రతిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయనున్నట్లు కలిసి కొండ మల్లేపల్లి సీఐ నవీన్ కుమార్ తెలిపారు, మంగళవారం సాయంత్రం పీఏపల్లి మండల కేంద్రంలో పోలీసులు ర్యాలీగా క వత్తు నిర్వహించారు, ఈ సందర్భంగా కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్, గుడిపల్లి ఎస్సై డి నరసింహులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో జరగనున్న ఎన్నికలను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని వారు అన్నారు, ఈనెల 18 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పాటుపడిన వారి పైన కఠిన చర్యలు జరుగుతుంది, ఈ కార్యక్రమంలో గుర్రంపోడు ఎస్సై మధు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## శిరసువాడ బుగ్గమ్మ మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**పెద్ద అడిశర్ల పల్లి,09 డిసెంబర్ ప్రభాతవార్త:** పిఏపల్లి మండల కేంద్రానికి చెందిన శిరస్సు వాడ బుగ్గమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం పిఏపల్లి గ్రామంలో బుగ్గమ్మ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బుగ్గమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. బుగ్గమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, రెటీనేని ముత్యపు రావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, తోటకూరి పరమేష్ యాదవ్, ఎర్ర యాదగిరి, గణపురం శంకర్, అనిల్, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా సీఎం గారు..... మా బాధలు ఆలకించండి సారు.



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09

అయ్యా సీఎం గారు మా బాధలో ఆలకించండి సారు అంటూమహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ బోధన  బోధనేతర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ కోరుతున్నారు  నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయ సందర్శన సందర్భంగా  ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ బోధన  బోధనేతర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ హృదయపూర్వకంగా స్వాగతం పలికింది. కాంట్రాక్ట్ మరియు పార్ట్టైమ్ సిబ్బందిని క్రమబద్ధీకరించడం, సమాన పనికి సమాన వేతనం అమలు, సి ఏ ఎస్ ప్రమోషన్లు, పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ చెల్లింపులు వంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని జేఏసీ  ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది. ఉద్యోగ భద్రత, ఔట్సోర్సింగ్ కార్మికులకు న్యాయమైన వేతనాలు మరియు ఉద్యోగుల హక్కుల రక్షణను నిర్ధారించాలని కూడా కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమస్యలను మానవీయంగా పరిష్కరించడానికి ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకుంటారని జేఏసీ విశ్వాసం వ్యక్తం చేసింది. దీనిలో భాగంగా, పైన పేర్కొన్న అంశాలను పేర్కొంటూ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ బోధన  బోధనేతర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ ముఖ్యమంత్రి కి బహిరంగ లేఖను విడుదల చేసింది.  ఈ కార్యక్రమంలో డాక్టర్. చింత శ్యామ్ సుందర్, డాక్టర్ తిరుపతి, డాక్టర్ శ్రీనివాస్,  ఉమా కత్తుల, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్. అనిత, డాక్టర్. షెరీఫ్, డాక్టర్. అరవింద్, డాక్టర్ శేఖర్, శ్రీ రమేష్ నాయక్ శ్రీమతి నసేహా తస్వీర్ ,  డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ కాసాని, డాక్టర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గురు స్వామికి చిరు సత్కారం చేసిన చైర్మన్



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09

నార్కట్ పల్లి మండల కేంద్రంలోని జగద్గురు  శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి  దేవస్థానం నార్కట్ పల్లి వ్యవస్థాపకులు



పెందోట సోము గురు స్వామిని సోమవారం నార్కట్ పల్లి  పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో స్వామి



వారి  మహా పడిపూజ కార్యక్రమంలో చిరు సత్కారం చేశారు శ్రీ శ్రీ హరి హర  పుత్ర అయ్యప్ప దేవస్థానం చైర్మన్ బెల్లి వెంకన్న గురు స్వామి.

## పోలీసుల కవాతు



నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :

మండలంలోని సిరిపురం, వల్లపురం గ్రామాలలో మంగళవారం మునగాల సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని ముందస్తు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎవరైనా అల్లర్లు సృష్టించిన గొడవలు చేసిన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికార పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామం అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు



అనంతగిరి డిసెంబర్ 09 ప్రభాత వార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థినీ బొట్టు నాగేంద్రమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. రాజకీయ, సామాజిక సమీకరణాల్లో భాగంగా అవకాశం దక్కని ఆశావాహులు ఎవరు కూడా నిరాశపడవద్దని. రాబోయే రోజుల్లో వారికి మంచి అవకాశాలు లభిస్తాయని భరోసా ఇచ్చారు. పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని, సముచిత స్థానం కల్పిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వేనెపల్లి వెంకటేశ్వరరావు, వేనేపల్లి చిన్న వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు నకరికంటి సత్యానందం, కాంగ్రెస్ సీనియర్ నాయకులుమాజీ ఎంపీటీసీలు ఈదుల కృష్ణయ్య, కొంద్రు బాబు, దిరిశనపు దావీదు న్యాయవాది, గాదం లింగయ్య, నకరికంటి పున్నయ్య, చిన్నం బాబు, కొత్తపల్లి బాబు, మాదాస్ పిచ్చయ్య, గాద వెంకన్న, మాదాసు వెంకటేశ్వర్లు, గురజాల శాంతయ్య, కోంద్రు కృష్ణయ్య పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్9, ప్రభాతవార్త:

హుజుర్ నగర్ మండలంలో 11 గ్రామ పంచాయతీలు ఉండగా, ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయినట్లు ఎంపీడీఓ సుమంత్ రెడ్డి తెలిపారు. మిగిలిన 10 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎంపిడివో తెలిపిన వివరాల ప్రకారం మండలంలో 11 గ్రామపంచాయతీ లకుగాను  అంజలిపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోలి శ్రీనివాసరావు తో పాటు గ్రామంలో ని 8 వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యాయి. నామినేషన్ ఉపసంహరణ తర్వాత 10 గ్రామ పంచాయతీ లలో 29 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 102 వార్డులకు 225 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు  తెలిపారు.




## ఎన్నికల బరిలో పార్టీ అధ్యక్షులు

నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో పార్టీ అధ్యక్షులు నిలిచారు. మండలంలోని రామాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకట్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్ సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు. గ్రామంలో ప్రచారం పోటాపోటీగా సాగుతోంది. పార్టీ అధ్యక్షులు పోటీ చేయటం రాజకీయ పరిశీలకుల్లో చర్చనీయాంశమైంది. కాగా మండలంలోని ఈకే పేట తండా నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటయింది. మొదటిసారిగా ఎన్నికలు జరుగుతున్నాడంతో అక్కడ త్రిముక పోటీ జరుగుతుంది. ఒకరు కాంగ్రెస్ మద్దతుతో మరొకరు భారత రాష్ట్ర సమితి మద్దతుతో పోటీలో నిలిచారు. ఈకే పేట తండా జనరల్ మహిళకు రిజర్వేషన్ చేశారు. తండాలో త్రిముఖ పోటీ నెలకొంది. సిరిపురం గ్రామంలో కూడా త్రిముఖ పోటీ జరుగుతుంది. కాంగ్రెస్ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీలో నిలవడంతో ప్రచారం రసవత్తరంగా సాగుతుంది.

## ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దు

నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని ఎస్సై అజయ్ కుమార్ వివిధ పార్టీల అభ్యర్థులకు సూచించారు. ఓటర్లు తమ ఇష్ట ప్రకారము నచ్చినవారికి ఓటు వేసుకునే అవకాశం ఉన్నందున ప్రలోభాలకు గురి చేయవద్దన్నారు. ఓటర్లను భయపెట్టిన బెదిరించిన ప్రలోభాలకు గురిచేసిన ఎన్నికల కోడ్ ప్రకారము కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు పోటీ చేస్తున్న అభ్యర్థులకు కూడా సూచించినట్లు తెలిపారు. ఈనెల 14న మండలంలో పోలింగ్ జరగనున్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

## వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత

నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

యాసంగి సీజన్లో మండలంలో రైతులు వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని రైతులు అంటున్నారు. ఈ క్రమంలోనే వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇవ్వక తప్పటం లేదు. మండలంలోని ఆయకట్టు గ్రామాలలో శ్రీ వరి సాగులో భాగంగా వెదజల్లే పద్ధతి అనుసరిస్తున్నారు. డ్రం సీడర్ తో విత్తనాలను చల్లుతున్నారు. కూలీల కొరత, పెరిగిన కూలి ధరల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. డ్రం సీడర్ తో విత్తనాలను వేద చల్లితే ఎకరానికి నాలుగు వేలకు మించి పెట్టుబడి కావడం లేదు. దీంతో రైతులు వెదజల్లే పద్ధతికి మొగ్గు చూపుతున్నారు. పది రోజులు ముందుగానే కోతకు వస్తుందని రైతులు అంటున్నారు. బురద నారమడి చేయడము నారు పెంచటము తదితర ఇబ్బందులు ఉండవు. కలుపు సమస్య కూడా ఉండదని రైతులు అంటున్నారు. ఎన్నో ప్రయోజనాలు ఉండడంతో ఈ పద్ధతిని ఎంచుకున్నారు. ప్రస్తుతం ఎన్నికల సీజన్ కావడంతో కూలీలు కూడా దొరకడం లేదు. ఈ క్రమంలో ఎంతో మంది రైతులు వెదజల్లే పద్ధతిపై దృష్టి సారించారు.

## పోస్టల్ బ్యాలెట్ కు నేడు తుది గడువు

నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

:మండలంలో గ్రామపంచాయతీలకు ఎన్నికలురెండవ విడతలో  ఈనెల 14న పోలింగ్ జరగనుంది. ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్బ్యాలెట్ద్వారాఓటు హక్కు వినియోగించుకోవడానికి నేడు తుది గడువు అని మండల అభివృద్ధి అధికారి మల్సూర్ నాయక్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ఏర్పాట్లు చేసినట్లు  తెలిపారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు

మునగాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త :

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే  చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.  పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారాల కోసం సోషల్  మీడియా లో వైరల్ చేయవద్దన్నారు. పార్టీలో వారి యొక్క అభివృద్ధి పనులు తప్ప వ్యక్తిగత దూషణలు ఒకరిని కించపరిచే విధంగా తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు  తప్పవు అన్నారు. ఎన్నికల కోడ్ నిబంధన మేరకు ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన కోరారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

పెద్దవూర డిసెంబర్ 9 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి పిడి రాజకుమార్ అన్నారు. మంగళవారం రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు పెద్దవూర మండలానికి సంబంధించి ప్రిసైడింగ్ ఆఫీసర్ రెండో శిక్షణ కార్యక్రమాన్ని మండల స్పెషల్ అధికారి పిడి రాజకుమార్ ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పిఓలకు సూచించారు. అనంతరం ఎంపీడీవో, సహాయ ఎన్నికల అధికారి ఉమాదేవి, ఎన్నికల సిబ్బంది, నోడల్ ఆఫీసర్ తరి రాము, మాస్టర్ ట్రైనర్లు ఇరుమది పాపిరెడ్డి,, మేదరి దేవేందర్ ఎన్నికల ఇన్చార్జి సహాయకులు పంకజ్ రెడ్డి, స్టేజ్ టు అధికారులు జూనియర్ అసిస్టెంట్ పంకజ్ రెడ్డి ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్



ట్రైనర్లు, ఎన్నికల సామాగ్రి తనిఖీ బ్యాలెట్ బాక్సను ఫీలింగ్ అయ్యే విధానం ఓటు వేసే క్రమంలో ఎదురయ్య వివిధ సందర్భాలను చాలెంజ్ ఓట్ టెండర్ ఓట్ అండర్ ఏజ్ ఓట్ బ్లైండ్ ఓటర్ స్ సహాయకులు, వివిధ రకాల పారాలైన పిఓ డైరీ పిఓ డిక్లరేషన్ విసిట్ ఫామ్ పేపర్ సీల్, ఎకౌంట్ బ్యాలెట్ పేపర్ ఎకౌంట్ కౌటింగ్ గుకు సంబంధించిన విషయాలు అధికారులకు సూచించారు.




# పారదర్శక ఎన్నికల నిర్వహణ చేపట్టండి

త్రిపురారం, డిసెంబర్ 9. ప్రభాతవార్త:.

ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శక ఎన్నికల నిర్వహణ చేపట్టాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 14న మండలంలోని 24 గ్రామపంచాయతీలు, 180 వార్డుల ఎన్నికల నిర్వహణకు గాను విధుల్లో పాల్గొనే 470 మందిప్రిసైడింగ్ అధికారులు, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు స్థానిక రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేజ్ 2 ఎన్నికల అధికారి పర్యవేక్షణలో ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా అమలుపరుస్తూ సజావుగా ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాస్టర్ ట్రైనీస్ మధు మోహన్, సతీష్ లు మాట్లాడుతూ ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే పోలింగ్ లో ఆయా అభ్యర్థుల తరపున పోలింగ్ ఏజెంట్లు గా వ్యవహరించే వారికి ఎన్నికల నిబంధనలు తెలియజేసి ప్రశాంత పోలింగ్ నిర్వహణకు సహకరించేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్లు అనుమతి లేదని, 144 శిక్షణ అమల్లో ఉన్నందున పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ప్రజలు ఉండేలా చూడాలన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ చేపట్టి ఫలితాల అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో తహశీ ల్దార్ గాజుల ప్రమీల, ఎంఈఓ రామావత్ ర వినాయక్ తదితరులున్నారు.

# ఆదర్శ ప్రవర్తన నియమావాళిని పకడ్బందీగా అమలు చేయాలి.

త్రిపురారం, డిసెంబర్ 9. ప్రభాతవార్త:.

గ్రామపంచాయతీ రెండో విడత సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 14న నిర్వహించనున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఆదర్శ ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని తహశీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు పదవులకు పోటీలో ఉన్న అభ్యర్థులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు కుల,మత రాజకీయాలకతీతంగా ఎలాంటి వ్యక్తిగత దూషణలు పాల్పడకుండా ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. నిర్దేశించిన సమయంలోనే తమ ప్రచారాన్ని చేపట్టాలని అభ్యర్థులు నిర్దేశించిన వ్యయాన్ని మాత్రమే పూర్తి పారదర్శకంగా



వినియోగించాలన్నారు. పోలింగ్ సమయంలో ఎన్నికల సిబ్బందికి పూర్తిగా సహకరించాలన్నారు. గ్రామ అభివృద్ధికి తాము ఇంటింటి ప్రచారం మాత్రమే నిర్వహించాలని ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి సమావేశాలకు సభలు నిర్వహించరాదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, మతపరమైన స్థలాలలో అలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించొద్దన్నారు. అనంతరం ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల బుక్ లె ట్ ని అందజేసి దాని ప్రకారం వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామావత్ రవి నాయక్ తదితరులున్నారు.

# కాసర్లపహాడ్ అభివృద్ధి దిశగా కాంగ్రెస్ అభ్యర్థుల పోట

శ్రీజాజిరెడ్డిగూడెం డిసెంబర్ 9 (ప్రభాత వార్త)

కాసర్లపహాడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దిర్గనపు ఉష శ్రీ రాజేష్ తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభిస్తానని స్పష్టం చేశారు. అభ్యర్థి బాండ్ పేపర్‌పై వంద రూపాయలతో గ్రామాభివృద్ధి హామీలు రాసి, గ్రామ ప్రజలకు దిర్గనపు ఉష శ్రీ రాజేష్ తెలిపారు, గెలిస్తే వీధి దీపాలను నిర్వహించడం, గ్రామ లైబ్రరీ ఏర్పాటు, ప్రతి ఇంటికి కీ మరుగు దోడి మరియు కోతుల కుక్క నివారణ, ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మించడం, మెరుగైన పారిశుద్ధం పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ, గ్రామంలో సలహా, సూచనలు కోసం ప్రత్యేక ఏర్పాటు, బొడ్రాయి పునః ప్రతిష్ట కోసం క్రీడా మినీ స్టేడియం ఏర్పాటు, అత్యవసర చికిత్స కోసం ఆటోలలో ఉచిత రవాణా, శుద్ధ నీరు పంపిణీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపడతానని బాండ్ పేపర్‌లో స్పష్టం చేశారు. ఈ హామీలు నెరవేర్చకపోతే, తన ఆస్తిల కంటే ఒక్క రూపాయ



ఎక్కువ సంపాదించిన ఆస్తులను జాప్తు చేసుకోవాలని బాండ్ పేపర్‌లో పేర్కొన్నారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, గ్రామ ప్రజలకు నమ్మకమైన, ఆదర్శ రాజకీయ నాయకత్వాన్ని అందిస్తానని అభ్యర్థి తెలిపారు. కాసర్లపహాడ్ ప్రజలు ఈ హామీలను గౌరవిస్తూ, దిర్గనపు ఉష శ్రీ రాజేష్ అభ్యర్థిత్వాన్ని ఆదర్శ రాజకీయ నాయకత్వానికి ఉదాహరణగా చూస్తున్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

తిరుమలగిరి డిసెంబర్ 9 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీ అన్నారు ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళలపై అధ్యక్షులు ఎల్సోజు నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి పిఏసిఎ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేష్ పేరాల వీరేష్ మూల రవీందర్ రెడ్డి ఎల్సోజు నవీన్ ప్రేమ్ ప్రసాదు పత్తేపురం సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ కవాతు

మోతె డిసెంబరు 9 ప్రభాత వార్త..



శాంతియుత వాతవరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తమ పోలీస్ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమతం చేస్తున్నామని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులకు లోనవకుండా పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్ట భద్రత కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందులో బాగంగానే మోతె మండలంలోని నరసింహపురం , రావిపహాడ్,సిరికొండ గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై అజయ్ కుమార్, 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాయితీతో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి

భువనగిరి రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త




:ఓటు హక్కు పై స్లీప్ ప్రోగ్రాం లో భాగంగా భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, తాసిల్దార్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో మంగళవారం ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటు వేసేలా చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఓటు వేసే సందర్భంలో డబ్బు,మద్యానికి లోను కాకుండా నిజాయితీతో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం మల్లేష్, ఉపాధి హామీ ఎపిఓ బాలస్వామి,స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం బీటి రోడ్డు హామీ



జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 9 (ప్రభాత వార్త)

కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంకిరెడ్డి మురళి తెలిపారు, ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే బొల్లంపల్లి గ్రామానికి ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో బీటీ రోడ్డు నిర్మిస్తానని.మంగళవారం ఆయన బొల్లంపల్లిలో ఇంటింటికి తిరిగి, గ్రామ ప్రజలకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కేసాని రామ నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఖమ్మంపాటి వెంకటేష్, అలాగే నాగరాజు, నితిన్, నిశాంత్, షరీఫ్, రాజు, సురేందర్, శోభన్, రాహుల్ వంటి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలోచించి ఓటు వేయండి...అభివృద్ధి చేసేవారిని ఎన్నుకోండి...

**..ఓటు హక్కును వృధా చేసుకోకండి...**

**...ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి...**

**చండూరు, 9డిసెంబర్, ప్రభాతవార్త:**

గ్రామాలలో ఎన్నికల సందడి మొదలైనందున ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, మంచి అభ్యర్థులను, అభివృద్ధి చేసేవారిని ఎన్నుకోవాలని సమాచారహక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్‌వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ అన్నారు. మంగళ వారం సమాచారహక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్‌వాచ్ కమిటి ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనుండి చండూరు ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలతో సమాచారహక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్‌వాచ్ కమిటి ప్రతి ఎన్నికలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని కేశవులు తెలిపారు. ఈ ఎన్నికల్లో భాగంగా ఓటరు చైతన్య కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి పట్టుకొమ్మలు గ్రామాలని, అలాంటి గ్రామాలలో నేడు ఎన్నికల కోలాహలం నడుస్తున్న దని, పార్టీ గుర్తులు లేకుండా జరుగుతున్న ఈ ఎన్నికలు గ్రామాభివృద్ధికి దిక్సూచిగా



నిలవనున్నాయని అన్నారు. గ్రామ ప్రజలు తమ సర్పంచ్‌గా, వార్డు మెంబర్లుగా గ్రామాభివృద్ధికి పాటుపడే అభ్యర్థులను ఎన్నికోవాలని సూచించారు. నిత్యం అందుబాటులో ఉండి గ్రామసమస్యలు పరిష్కరించేవారికి పట్టం కట్టాలని చెప్పారు. ఓటర్లు నూరుశాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. యువతి యువకులు, మహిళలు, వృద్ధులు అన్నివర్గాలవారు ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకుని మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. సొమ్ముకు, మద్యానికి, తాయిలా లకు లాలూచి పడకుండా గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులు ఎవరూ ఇష్టంలేని పక్షంలో నోటాకు ఓటు వేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఓటును వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 3 దశలలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు జాగరూకతతో



ఉండి గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలన్నారు. అక్రమాలు, ప్రలోభాలకు గురి చేసేవారిని సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినందున ప్రజలు స్వచ్ఛందంగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ, ఎండివో బండి యాదగిరి, తహసీల్దార్ రమాకాంత్, ఎంఈవో ఉట్కూరి సుధాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్‌రెడ్డి, అనిల్, మెట్టు మధు, గణేష్, శ్రీకాంత్, సమాచారహక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్‌వాచ్ కమిటి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గీతా విద్యాలయంలో నమూనా ఎన్నికలు

**చండూరు, 9డిసెంబర్, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలోగల గీతావిద్యాలయంలో మంగళవారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పాఠశాలను ఒక గ్రామంగా భావించి తరగతులను వార్డులుగా విభజించుకుని వార్డుకు కొద్ది మంది చొప్పున అభ్యర్థులు వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా ప్రాతినిధ్యం వహించారు. ఎన్నికలలో భాగంగా శనివారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, రెండవ రోజు నామినేషన్ స్వీకరణ, అభ్యర్థులను ఎంపిక చేసి గురుతులను కేటాయించడంవంటివి నిర్వహించారు. వార్డు మెంబర్, సర్పంచ్ అభ్యర్థులు ప్రచారంలోభాగంగా అనేక రకాల వాగ్దానాలతో ఓటర్ మహాశయులను ప్రసన్నం చేసుకోవడానికి ఎన్నోరకాల హామీలు ఇచ్చి వారిమనసులను గెలుచుకునే ప్రయత్నం చేశారు. మూడవరోజు ప్రశాంతమైన వాతావరణంలో( విద్యార్థి) పోలీస్ పర్యవేక్షణలో ఓటర్ స్లిప్పులు ఆధార్‌కార్డు గుర్తింపులతో వచ్చి బాధ్యతాయుతంగా క్రమశిక్షణతో వారి వారికి కేటాయించిన పోలింగ్ బూతులలో ఓట్లు వేసి వెళ్లారు. మధ్యాహ్నం 2గంటల సమయంలో ఓట్ల లెక్కింపు చేసి గెలిచిన అభ్యర్థులను ప్రకటించి వారి చేత



ప్రమాణ స్వీకారం చేయించారు. బాధ్యతాయుత పౌరులుగా నిలబడి సమాజాన్ని ముందుకు నడిపించడానికి రానున్న రోజులలో ఉత్తమ పౌరులుగా మెలుగుతామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ పోలోజు నరసింహాచారి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని నమ సమాజ నిర్మాణంలో రేపటిరోజులలో మీరందరూ ముందుండి అవినీతి రహిత, పారదర్శకతతో సమాజాన్ని ముందుకు తీసుకుపోవాలని పాఠ్యాంశాలతోపాటు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల మేదస్సుకు తోడ్పాటు అందిస్తుందని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్‌గా పోలోజు శ్రీనిధి, జిల్లా ఎస్పీగా శ్రీనాథ్, రిటర్నింగ్ ఆఫీసర్‌గా మంజంపల్లి శివలీల, ఆర్డీవోగా తేలుకుంట్ల




లహరి, సర్పంచులుగా సంకోజు జ్యోత్స్న, పల్లె జాహ్నవి, కటం వైష్ణవి, తమ్మడ బోయిన సిద్దు, సిద్ది భవాని శంకర్, చిలుకూరి అజయ్ పాల్గొనగా, తమ్ముడుబోయిన సిద్దు సర్పంచిగా గెలుపొందాడు. వార్డు అభ్యర్థులుగా 44 మంది పోటీలో పాల్గొన్నారు. వీరిలో వార్డ్ మెంబర్స్‌గా మొదటి వార్డ్ బద్రేష్ సగేపు, రెండోవార్డ్ సారిక పెండోట, గౌతం కృష్ణ, రాచూరి వర్షిత్, రామ్‌చరణ్ కాటం, కౌశిక్ సంగెపు, సుజిత్ కురిపాటి, భువనశ్రీ నాగిళ్ల, హారిక భూతరాజు, తేజేశ్వర్ పసుపులేటి, చందు జింకల గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి...

**కొండమల్లేపల్లి, 9డిసెంబర్, ప్రభాతవార్త:**

ఎన్నికల నియమావళిని అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, ప్రశాంత వాతావర ణంలో ఎన్నికలు సజావుగా జరిగేవిదంగా ప్రతిఒక్కరూ సహకరించాలని సిఐ నవీన్‌కుమార్, ఎస్ఐ అజ్మీర రమేష్ అన్నారు. సోమవారం రాత్రి చింతకుంట్ల, కొర్రతండా, చింతచెట్టు తండాలలో, మంగళవారం రాత్రి గుమ్మడవెల్లి గ్రామంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాలలో ఎన్నికల నిర్వహణ, ఎన్నికల నియమా వళిపై సదస్సులు నిర్వహించి ప్రజలకు



అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ, ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా సాగేవిదంగా ప్రతి ఓటరు ఇటు పోలీసులకు, అటు ఎన్నికల సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎన్నికల వేళ ఎవరైనా గొడవలకు పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయని, ఎన్నికల నియమా వళిని ప్రతి ఒక్కరూ అవగాహనపరుచు కోవాల న్నారు. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకమైన ఎమెసేజ్‌లు, కించపరిచేవిదంగా పోస్టులుపెట్టడం వంటివి చేయరాదని, ఎన్నికల గ్రూప్‌అడ్మిన్‌లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, గుంపులుగా తిరగరాదని హెచ్చరించారు. వార్డు, సర్పంచ్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు చట్టానికి లోబడి వ్యవహరించాలని, అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు.

## మునుగోడు వార్త

# రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం..



**కొండమల్లేపల్లి, 9డిసెంబర్, ప్రభాతవార్త:**

కెఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల మాజీ ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణాపాయస్థితిలో రక్తం అందక ఎన్నో ప్రాణాలు పోతున్నాయని, ఇలాంటి క్యాంపులు నిర్వహించి రక్తాన్ని సేకరించడం ఆనందించదగనగ విషయమని అన్నారు. స్వచ్ఛందంగా యువత అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. వెంకటేశ్వర మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ నిర్వాహకులు కూన భానుచందర్ తన తండ్రి జ్ఞాపకార్థంగా ఈ రక్తదాన శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో 83మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి వచ్చిన దాతలను నిర్వాహకులు ప్రోత్సహించి సన్మానించారు. మిత్రబ్లడ్ బ్యాంక్ హైద్రాబాద్‌వారు రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. రక్తదానం చేసినవారి కుటుంబంలో ఎప్పుడు రక్తం అవసరం ఉన్నా ఉచితంగా అందిస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ హెల్పింగ్ హాండ్స్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పసునూరి యుగేందర్‌రెడ్డి, ఏరుకొండ రాము, కూన భానుచందర్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, కొలనుపాక యుగేందర్, భూతరాజు భరత్, కుంభం గిరి, శ్రీనివాసచారి, సైదులు, నీలం విజయకుమార్, మనోజ్, రాకేష్, వెంకట్, సునీల్, వంశి, నవీన్‌రెడ్డి, కార్తీక్, సందీప్, గణేష్, హరీష్, మధు, పాల్గొన్నారు.

# ఘనంగా 24వ మహా పడిపూజ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09**

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 24వ మహా పడిపూజ సోమవారం రాత్రి అయ్యప్ప మాల ధరల భజన కీర్తనల మధ్య ఘనంగా నిర్వహించారు. మహా పడిపూజ సందర్భంగా తెల్లవారుజాము నుంచే నిత్య కైంకర్యాలు నగర సంకీర్తన అభిషేక అర్చనలు నిర్వహించి సాయంకాలం మహా పడిపూజను ఏర్పాటు చేసి స్వామివారి శరణు ఘోష భక్తి గీతాల మధ్య మహా పడిపూజను భవ్యంగా నిర్వహించారు పూజా కార్యక్రమాల సందర్భంగా ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా ఎంతో మంది దాతల సహకారంతో ఆలయాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వహణకు ధన రూపేన వస్తురూపమైన మాటలు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు పూజా కార్యక్రమాల అనంతరం దాతలను శాలువాలతో ఘనంగా సత్కరించి స్వామివారి ఆశీస్సులు అందాలని దీవించారు ధర్మ ప్రచారం అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని హిందువైన ప్రతి ఒక్కరు నుదుటన సింధూరం ధరించాలని పిలుపునిచ్చారు. భారతదేశం అంటేనే హిందూ ప్రధాన దేశమని ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఆలయాల పుణ్యక్షేత్రాల అభివృద్ధికి కేంద్రం ప్రధానమంత్రి మోదీ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భవ్యంగా అలంకరించిన స్వామి వారి 18 పడిమెట్లపై జ్యోతులు వెలిగిస్తూ భజనలు పాడుతూ ఉన్న సమయంలో భక్తులు గ్రామస్తులు ఆధ్యాత్మికతతో పులకరించి పోయారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించి స్వాములకు భక్తులకు గ్రామస్తులకు అందరికీ అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ గురుస్వామి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు పెండోట సోమయ్య గురుస్వామి, ఐత రాజు యాదయ్య గురుస్వామి, దేవుడు నరసింహ గురు స్వామి, అయ్యప్ప మాలధారులు, పుర ప్రముఖులు పసునూరి దయాకర్, గంధం భాస్కర్, దేవర్శెట్టి నారాయణ, పాల్వాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు... ప్రచార అస్త్రాలు

## సొంత మేనిఫెస్టోతో ముందుకు వెళ్తున్న అభ్యర్థులు

**చిట్యాల రూరల్, డిసెంబర్ ౦౯, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల తొలిదశ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలే ప్రచార అస్త్రాలుగా ముందుకు సాగు తున్నారు. అభ్యర్థుల ప్రచారం ఒక్కో ఊరిలో ఒక్కో రకంగా సాగుతోంది. గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని చెబుతూనే.. ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రధాన పార్టీల మద్దతుదారు లైనప్పటికీ ఆయా రాజకీయపార్టీ లను పక్కన పెట్టి సొంత మేనిఫెస్టోతో ముందుకు వెళ్తున్నారు. విజయం సాధిస్తే గ్రామానికి ఏం చేస్తారో ప్రజలకు వివరిస్తున్నారు. గతానికి భిన్నంగా ఈసారి పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు మేనిఫెస్టోలను విడుదల చేస్తున్నారు. వాటిని సామాజిక మధ్యామాల ద్వారా ప్రచారం చేస్తున్నారు.. గ్రామాల్లో కరపత్రాలు ముద్రించి ఇంటింటికి పంపిణీ చేస్తున్నారు. వీటిని ఓటర్లు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వీటితో పాటు సామాజిక మాధ్యమాలను విరివిరిగా వాడుకుంటున్నారు. ప్రత్యేకంగా గ్రాఫిక్స్ తో తయారు చేయించిన ఫోటో, వీడియోలను పోస్టు చేస్తున్నారు. ఓటర్లకు అభ్యర్థుల హామీలిలా.. అన్ని గ్రామాల్లో ప్రస్తుతం కోతుల సమస్యతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అందుకే అభ్యర్థులు ముందుగా కోతుల సమస్యను నివారిస్తామని హామీలిస్తున్నారు. అలాగే శునకాల బెడద నివారించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నారు. మండలంలోని సాగునీరుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చెరువులు, కుంటలు వర్షాకాలంలో నీటితో సమృద్ధిగా నిండిన తర్వాత సాగునీరు కరవవుతోంది. ఇలాంటి ప్రాంతాల్లో పిలాయిపల్లి ద్వారా చెరువులు, కుంటలు నింపేలా చూస్తామని రైతులకు భరోసా ఇస్తున్నారు. గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తామని, యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించి ఉద్యోగవకాశాలు, క్రీడా సదుపాయాలు కల్పిస్తామని యువతకు హామీ ఇస్తున్నారు.. రోడ్లు దెబ్బతిన్న ఊర్లతోపాటు.. రవాణా సౌకర్యం మెరుగైన గ్రామాలకు ఆర్టీసీ సేవలు చేరడంలేదు. గ్రామానికి బస్సు నడిచేలా చూస్తామని.. గ్రామాల మధ్య లింకు వంతెనలు. అంతర్గత రహదారులపై కల్వర్టుల నిర్మాణంలో జాప్యం జరిగి స్థానికులకు అవస్థలు తప్పడం లేదు. వీటి నిర్మాణానికి కృషి చేస్తామని చెబుతున్నారు. ప్రయాణ ప్రాంగణాల ఏర్పాటును తెర పైకి తెస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న భగీరథ పైపులైన్ పనులను పూర్తి చేయించి ఇంటింటికి మంచినీటిని అందిస్తామని హామీ ఇస్తున్నారు. పారిశుద్ధం, మురుగు కాలువలు, సీసీ రోడ్లు, ఆలయాల అభివృద్ధి. విద్య, వైద్యం మెరుగుకు కృషి చేస్తామని ప్రచారం చేస్తున్నారు.

# ఎంతైనా ఖర్చు జేయాలే.. పోరులో గెలవాలే

## పల్లెల్లో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల ముమ్మర ప్రచారం

## స్థానిక సమస్యలపై హామీలిస్తూ ఓటర్లను మచ్చిక చేసుకునే ప్రయత్నం

## స్థాయికి మించి అప్పులు తెచ్చి మరీ ఖర్చు చేస్తున్న వైనం

**చిట్యాల రూరల్, డిసెంబర్ ౦౯, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు ఈనెల 11న తొలి విడతలో ఎన్నికలు జరుగు తున్నాయి. మండలంలోని మొత్తం 18 సర్పంచ్ స్థానాలకు 56 మంది అభ్యర్థులు బరిలో ఉంటే, 180 వార్డు సభ్యుల స్థానాలకు 13 ఏకగ్రీవం కాగా, మిగతా 167 స్థానాల్లో మంది 433 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం ఎంతైనా ఖర్చు పెట్టేందుకు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు. ఆదాయం ఎక్కువ ఉన్న గ్రామాల్లో ఎలాగైనా సర్పంచ్ సీట్లో కూర్చునేందుకు తహతహలాడుతున్నారు. బరిలో ఉన్న ప్రత్యర్థులకు ఏ మాత్రం తగ్గకుండా ఖర్చుకు సిద్ధంగా ఉన్నామని వారి వారి గ్రామాల్లో టాక్ తెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పలువురు తమ స్థోమతకు మించి అప్పులు చేస్తు ఎన్నికల ఖర్చుకు సిద్ధమవుతున్నారు. భూములు కుదువ పెట్టి అధిక మిత్తికి డబ్బులు తెచ్చి సైతం ఖర్చు చేసి గెలిచేందుకు తాపత్రయ పడుతున్నారు. ఒక్కసారి గెలిస్తే తిరిగి వచ్చే లాభాలు బాగుంటాయనే ఉద్దేశ్యంతో ఖర్చు చేస్తున్నారని ఆయా గ్రామస్తులు అనుకుంటున్నారు.వార్డు సభ్యుడికి భలే డిమాండ్..అయితే గ్రామాల్లో మరికొందరిది చిత్ర పరిస్థితి ఉన్నది. సర్పంచ్ రిజర్వేషన్ వస్తుందనే ఆశతో ఉండగా రిజర్వేషన్ అనుకూలించక పోవడంతో ఇంకొదరిని బుజ్జగించి టికెట్ వేరేవారికి టికెట్ రావడం వల్ల చేసేదేమి లేక వారికి అనుకూలంగా ఉండేవారికి మద్దతు ఇస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థికి మద్దతిస్తూ వార్డు సభ్యుడిగా పోటీ చేసి ఉపసర్పంచ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. తమకు అనుకూలమైన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించుకుని ఉపసర్పంచ్ గా ఎంపికైతే సమాన స్థాయి, గౌరవం ఉంటుందని పలువురు ఆశపడుతూ వార్డుల్లో అభ్యర్థులు ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఎట్లాగైనా గెలవాలే... సీట్లో కూర్చోవాలేగ్రామాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు కొందరు ఏదో పోటీ చేద్దాం.. చూద్దాం అనే ధోరణిలో ఉండగా, కొందరు మాత్రం సర్పంచ్ పదవి కైవసం చేసుకోవాలని, ఎట్లజేసీ గెలవాలనే పట్టుదలతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. కులసంఘాలు, యువజన సంఘాల వద్దకు వెళ్లి హామీలు ఇస్తున్నారు. తమను గెలిపిస్తే సంఘాలకు నిధులు మంజూరు చేయిస్తామని చెబుతూ మద్దతు కూడగడుతున్నారు. పల్లెలపై అధికారులు దృష్టి సారించాలి.. సర్పంచ్ పదవి కాలం ముగిసి దాదాపు రెండేళ్ల తర్వాత వచ్చిన ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచేందుకు అనధికారికంగా అధిక మొత్తంలో ఖర్చు చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తున్నది. అయితే అధికారికంగా సర్పంచ్ అభ్యర్థి గ్రామ జనాభాను బట్టి రూ.1.50 లక్షల నుంచి 2.50 లక్షల్లోపే ఖర్చు చేయాల్సి ఉండగా... కొన్ని డిమాండ్ ఉన్న గ్రామాల్లో పరిమితికి మించి ఖర్చు చేసేందుకూ సిద్ధమవుతున్నారు. ఈ పరిస్థితుల్లో అధికారులు దృష్టిపెట్టి ధన, మధ్య ప్రవాహాన్ని కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఓటుతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల రూరల్, డిసెంబర్ ౦౯, ప్రభాతవార్త :** సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈఎన్నికల్లో ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చిట్యాల మండలంలోని వెలిమినేడులో బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బైకాని శ్రీశైలం కత్తెర, గుండ్రాం పల్లిలో సీపీఎం, సీపీఐ బలపర్చిన బీఆర్ఎస్ అభ్యర్థి బత్తుల లక్ష్మీ ప్రసన్న ఉంగరం గుర్తులపై గ్రామస్తులు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ హయాంలో గ్రామాలు ఎలా అభివృద్ధి చెందాయో మీకు తెలుసని..23 నెలల కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పల్లెలకు ఒక్క రూపాయి కేటాయించకపోవడంతో అధ్వానంగా మారాయని.. ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాలకు పూర్వవైభవం రావాలంటే బీఆర్ఎస్ సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యుల అభ్యర్థులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








# ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

చిట్యాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. స్థానిక కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి ఉమాశంకర్, ఫరీద్, జంపాలా వెంకన్న, జిట్ట రవి, ఇమ్మడి వెంకన్న, చిత్రగంటి నాగరాజ్, గజ్జెల భాస్కర్, నూనె శ్రీకాంత్, ముప్ప ముత్తిరెడ్డి, అమరోజు సత్తయ్య, తీగల కిష్టయ్య, సత్తయ్య, లింగయ్య, అఫ్సర్ పాల్గొన్నారు.

# ఎన్జీ కళాశాలలో అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం

## అవినీతి నిర్మూలన ప్రతి పౌరుడి బాధ్యత



**నల్గొండ టౌన్ డిసెంబర్ ౦౯, ప్రభాతవార్త:** దేశంలో అవినీతి నిర్మూలాన ప్రతి పౌరుడి బాధ్యత అని నల్గొండ అవినీతి నిరోధక శాఖ ఇన్స్పెక్టర్లు బి. వెంకట్రావు మరియు కిషన్ అన్నారు. నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట్రావు మాట్లాడుతూ.. అవినీతిని నిరోధించడంలో తెలంగాణ పౌరులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ వేతనాలు తీసుకుంటున్న ప్రతి ఉద్యోగి అవినీతి నిరోధక శాఖ పరిధిలోకి వస్తాడని అన్నారు. ఎక్కడ అవినీతి జరిగినా విద్యార్థులు, పౌరులు అవినీతి నిరోధక శాఖను సంప్రదించాలని తెలిపారు. అవినీతి జరిగినపుడు 1064 కు సమాచారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, అధ్యాపకులతో కలిసి అవినీతి నిరోధక శాఖ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్ సి సి ఆఫీసర్ చిలుముల సుధాకర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎ. మల్లేశం, వెంకట్ రెడ్డి, సావిత్రి, శివరాణి, డా. అనిల్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడేట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ భద్రతా

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి.**
**పాత నేరస్థులు, రౌడీ షీటర్ బైండవర్, కదలికలపై నిఘా.**
**ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి**
**ఉల్లంఘిస్తే కేసులు తప్పవు**
**శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలి.**
**జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ .**



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాత వార్త. డిసెంబర్ 9** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పి వెల్లడించారు.జిల్లా పరిధిలో మూడు దశల్లో 869 గ్రామ పంచాయతీల్లో జరిగే ఎన్నికలకు జిల్లా యస్పి పర్యవేక్షణలో ఒక అడిషనల్ యస్పి,ఆరుగురు డియస్పిలు,23 మంది సీఐలు 84 మంది ఎస్.ఐల తో కలిపి 1680 మందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి చేసాము. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా 442 గ్రామ పంచాయతీలను సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్,రూట్ మొబైల్ పార్టీ అదనంగా పర్యవేక్షిస్తుంది. ఎలాంటి ఇబ్బంది లేదా సమస్య తలెత్తినా అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్తులు, రౌడీషీటర్స్ కదలికలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ కార్యాచరణ రూపొందించి అన్ని కోణాల్లో దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా నేర చరిత్ర కలిగిన గత ఎన్నికల్లో కేసులలో గొడవల్లో ఉన్న పాత నేరస్తులు,రౌడీ షిటర్లను 1141 మందిని బైండోవర్ చేసి మళ్లీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికలపై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైనా బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో 163 (బి.ఎన్.ఎస్.ఎస్) యాక్ట్ అమలులో ఉంటుంది కావున 4 గురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా ఉండకూడదని అన్నారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ,పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి సమాచారం అందజేయాలని కోరారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.కావున పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# జిల్లా కలెక్టర్ ఎస్పీలకు గ్రామపంచాయతీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**





**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. డిసెంబర్.09** మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్ ఎస్పీల గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీల కులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో రెండు డివిజన్లలోని 14 మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదినికి తెలిపారు.ఇందుకుగాను అవసరమైన ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించామని, పోలింగ్ సిబ్బంది, పార్కింగ్, సిబ్బందికి భోజనం, వసతి సౌకర్యాలు అన్నిటిని ఏర్పాటు చేశామని, సూక్ష్మ పరిశీలకు శిక్షణ ఇవ్వడంతో పాటు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ఎన్నికలను సవ్యంగా నిర్వహించేలా సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహించే పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని మాట్లాడుతూ పోలింగ్ రోజున 9, 11,1 గంటకు పంపించే పోలింగ్ శాతాన్ని సనైన సమయంలో పంపించేందుకు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఫలితాలను. ఫలితాలను ఎప్పటికప్పుడు టీ పోల్ లో ఏర్పాటు చేయాలని సూచించారు.అంతకు ముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికల సందర్భంగా కలెక్టర్లు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు మరోసారి సమీక్షించుకోవాలని, ఇందుకు అవసరమైన టీమ్స్, వారికి అందజేసే ఫారాలు,వెబ్ కాస్టింగ్, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల ప్రచారం ముగింపు, మద్యంపై నిషేధం, ఓటర్లు ఓటు వేసేందుకు 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని చూపించే విషయం అన్నింటిపై సమీక్షించారు .ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు టి పోల్ లో ఉంచాలని అన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు

# గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .**



**నల్గొండ,కనగల్. ప్రభాతవార్త డిసెంబర్ 9** మంగళవారం ఆమె కనగల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సు లను పరిశీలించారు. అలాగే సాయిరాం ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి అక్కడ కావలసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఓటరు జాబితా వివరాలు సరిగా ఉన్నాయో లేదో తనిఖీచేసుకోవాలన్నారు.బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లు అన్ని ఓపెన్ అవుతున్నాయో లేదో చెక్ చేసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరో సారి నిర్ధారణ చేసుకోవాలన్నారు.సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, చివరిగా ఉన్న పోలింగ్ కేంద్రాల కు ముందుగా బస్సుల ను పంపించాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్ ,పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి , ,తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, ఎంఈఓ పద్మ కలెక్టర్ వెంట ఉన్నారు.

## నల్లగొండ వార్త

# విధులు నిర్వహించే సిబ్బందికి మూడవ విడత ర్యాండ్ మై జేషన్ నిర్వహణ

**ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మీ**



**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త డిసెంబర్ 9** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్రా లక్ష్మీ సమక్షంలో, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. నల్గొండ ,చండూరు డివిజన్లలోని 14 మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. చండూరు, చిట్యాల, గట్టుప్పల్, కనగల్, కట్టంగూరు, కేతేపల్లి, మర్రిగూడ, మునుగోడు, నకిరేకల్, నల్గొండ, నాంపల్లి, నార్కెట్ పల్లి ,శాలిగౌరారం, తిప్పర్తి మండలాలలోని 2870 పోలింగ్ కేంద్రాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకుగాను పిఓ ఓపిఓ లు రెండవ ఓ పి ఓ మొత్తం కలుపుకొని 7892 మందిని విధులు నిర్వహించే విధంగా రాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో పిఓలు 3444 , ఓపిఓలు 4448 మంది ఈ ర్యాండమైజేషన్‌లో ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, ఈడియం దుర్గారావు, ఎన్ఐసి అధికారులు ప్రేమ్, తదితరులు హాజరయ్యారు.

# ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో ఏర్పాటలను పరిశీల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ రూరల్ డిసెంబర్ 09, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.మంగళవారం నల్గొండ మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీకి అవసరమయ్యే ఏర్పాట్లను నల్లగొండ మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియని, ఈ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఉద్యోగి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు.ఎన్నికల సామాగ్రిని ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాలెట్ పంపిణీ, స్వీకరణ జరగాలన్నారు. ప్రతి బండిల్‌పై సీల్, సంతకాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు ఎన్నికల సామాగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను పరిశీలించారు. సామగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన సామాగ్రి సమయానికి అందించేందుకు ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. బృందాలు వచ్చిన క్రమానుసారం రిజిస్ట్రేషన్ నుంచి మెటీరియల్ పంపిణీ వరకూ మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఎక్కడ ఆలసత్వం, అయోమయం తలెత్తకుండా తగిన సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, విశ్రాంతి గదులు, వైద్య అత్యవసర సదుపాయాల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, ఆర్డీవో అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం, ఎంపీడీవో యాకూబ్ నాయక్ లు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

..జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

వలిగొండ డిసెంబర్ 9 ప్రభాతవార్త :

ఓటు హక్కు గల ప్రతి పౌరుడు ఎలాంటి ప్రలోభాలు డబ్బు, మద్యం, కానుకలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా మహిళా సంఘ సభ్యురాలు, సంబంధిత అధికారులు, విద్యార్థులు 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు వినియోగం పై దిశా నిర్దేశం చేయాలని సూచించారు. డబ్బు తీసుకొని ఓటు వేసినట్లయితే మీ గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని, నీతి నిజాయితీ గల నిస్వార్థ ప్రజా ప్రతినిధిని గుర్తించి ఓటు వేయాలని అన్నారు. ఒక్కరోజు ఆనందం కోసం ఐదు సంవత్సరాల కష్టాన్ని తీసుకురావద్దని, డబ్బు తీసుకొని ఓటు వేసినట్లయితే గ్రామం అభివృద్ధి కాకుండా పోయి ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని అన్నారు.



అనంతరం ఓటరు అవగాహనపై ప్రధాన రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా రెండవ విడత ఎన్నికలు జరుగుతున్న వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి అధికారి సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.పోలింగ్ సామగ్రిని పరిశీలించి ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామ పోలింగ్ సామగ్రి మొత్తం ఒకటికి రెండు సార్లు చెక్ చేసి సిద్ధం చేసి పెట్టుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఏ ఒక్క ఇబ్బంది కూడా రాకుండా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత పంచాయతీ కార్యదర్శుల పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎంఈఓ భాస్కరాచారి, మహిళా సంఘ సభ్యులు, అధికారులు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ చూపి మోసం చేయడం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నైజం

వలిగొండ డిసెంబర్ 9 ప్రభాతవార్త :

భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి నాయకులను నమ్మించి మోసం చేయడంలో నెంబర్ వన్ అని మాజీ ఆత్మ చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగాధరి రాములు విమర్శించారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఉద్యమ చరిత్ర తెలియని వ్యక్తి అని, కార్యకర్తల బాగోగులు తెలియనివాడని, పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి కూడా కార్యకర్తలను, నాయకులను గుర్తుపట్టని అసమర్థ నాయకుడని, భువనగిరి నియోజకవర్గంలో కష్టపడే కార్యకర్తలని,రాజకీయంగా ఎదగకుండా చేశాడని అన్నారు. ఆయన కపట రాజకీయాలకు బలైన, బలి అవుతున్న వారు ఎంతోమంది బయటకు చెప్పుకోలేక అంతర్మాదంలో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోగానే ఎంపీ సీటు కోసం కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమయ్యాడని, పదవే ముఖ్యం కానీ కార్యకర్తలు ముఖ్యం కాదని ఆవేదన చెందారు. గత సర్పంచి ఎన్నికల్లో తన భార్యకు సర్పంచ్ అభ్యర్థిగా ఖరారు చేసి ప్రచారం చేయకుండా తన సోదరునితో



ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ప్రచారం చేసి నన్ను ఓడించాడని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్తానని ఆశ చూపి నట్టేట ముంచిన వ్యక్తి పైళ్ల శేఖర్ రెడ్డి అని విమర్శించారు. నాయకుల కార్యకర్తల మనోభావం తెలుసుకోకుండానే తను ఒక్కడే నిర్ణయం తీసుకొని సీనియర్లను పక్కనపెట్టి పార్టీలో కొత్తవారికి అవకాశం ఇచ్చి పార్టీ కార్యకర్తలను మోసం చేస్తున్నాడని అన్నారు. ఆయన స్వార్థపూరిత రాజకీయాలకు విసుకు చెంది పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆవేదనతో వ్యక్తం చేశారు.

# వృద్ధుల కోసం బ్రహ్మకుమారీస్ ఖిసంగంఖిప్రాజెక్టు

బీబీనగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సేవా సంస్థతో కలిసి !!సంగం' పేరుతో జాతీయ స్థాయి ప్రాజెక్టును ప్రారంభించింది. కుటుంబంలో,సమాజంలో వృద్ధుల్ని గౌరవించే భారతీయ సంస్కృతిని వ్యాప్తి చేయటం,వయోధికులు మానసికశారీరక ఆరోగ్యంతో ఆనందంగా ఉండటం కోసం "ఏజ్ విత్ ప్రైడ్!!లివ్ విత్ డిగ్నిటీ(గౌరవంగా వృద్ధాప్యం!!హుందాగా జీవనం)" నినాదంతో తెలుగు రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్టును ఘనంగా ప్రారంభించారు.మంగళవారం బీబీ నగర్ సమీపంలోని మహాదేవపురం గ్రామంలోని బ్రహ్మకుమారీస్‌సైలెన్స్ రిట్రీట్ సెంటర్ లో ఖిసంగంఖి ప్రాజెక్టును వందకు పైగా వృద్ధాశ్రమాల నిర్వాహకుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో భాగంగా గ్రామీణ స్థాయి వరకు స్థానిక ప్రభుత్వాలు,బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రాలు కలసి సంయుక్తంగా చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు,మానసిక ప్రశాంతత శారీరక ఆరోగ్య శిక్షణ శిబిరాల గురించి వివరించారు.సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి.కె.రాజ కుమారీ,బి.కె.సునీత ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో వృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రతినిధులను



సత్కరించారు.బ్రహ్మకుమారీస్ అంతర్జాతీయ ముఖ్య కేంద్రం నుంచి వచ్చిన సమాజసేవ నిపుణులు వృద్ధాశ్రమాల నిర్వాహకులకు ధ్యాన యోగవ్యక్తిత్వ నైపుణ్యాల శిక్షణ అందించారు.బ్రహ్మకుమారీస్ సోషల్ వింగ్ వైస్ చైర్మన్ బి.కె.ప్రేమ్ కుమార్, బి.కె.వీరేందర్,బి.కె.గిరీష్, తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్.జి.నాగేశ్వర రావు, వివిధ రాష్ట్ర,జిల్లా స్థాయిల సీనియర్ సిటిజన్ అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు

## అర్వపల్లి గ్రామ పంచాయతీ ముగిసిన ప్రచారాలు

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 9 (ప్రభా వార్త)

మొదటి దశ గ ఎన్నికలు ఈ నెల 11న జరగనున్న నేపథ్యంతో అర్వపల్లి గ్రామ పంచాయతీలో ప్రచారం ముగిసింది. అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ఇంటి ఇంటి సందర్శనలు, వ్యక్తిగత పరిచయాలు, మైకులు మరియు ప్రచార పుస్తకాల ద్వారా గ్రామవాసులను ఆకర్షించారు..ప్రధానంగా ఈ గ్రామంలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కోతుల బెడద మరియు కుక్కల సమస్యలు, వీధి డ్రైనేజీ సమస్యలు, ఇంటింటికి శుద్ధి మరియు ఉచిత మినరల్ వాటర్ సౌకర్యాల కొరత, వీధి దీపాలు మరియు పారిశుద్ధ్య నిర్వహణ లో లోపాలు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ లభించకపోవడం వంటి సమస్యలు. ప్రజలకు సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే హామీలు ఇచ్చి, అభ్యర్థులు వారి విశ్వాసాన్ని పొందుతున్నారు.స్వతంత్ర, ప్రధాన పార్టీ అభ్యర్థులు ప్రతి ఇంటికి చేరి వీధి స్థాయి సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ, వలస వెళ్లిన ఓటర్లను స్వగ్రామానికి రప్పించడం, కుల మరియు వర్గ ఆధారంగా ఓటర్లను లెక్కించడం వంటి వ్యూహాలను మొదటి దశ ఎన్నికలు 11న జరగనున్నాయి. ప్రజల సమస్యలపై దృష్టి సారించడం, హామీలు ఇవ్వడం, వ్యక్తిగత పరిచయాలు !! ఈ ఎన్నికల పోరు గ్రామస్థుల కోసం రసవత్తరంగా మారింది.



## భువనగిరి వార్త



## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎం గణేష్ ఎంపిక



భువనగిరి రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థి మరికొండ గణేష్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబర్ 13 నుండి 17 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలలో అండర్ 17, 1500 మీ అథ్లెటిక్స్ లో పాల్గొనాలసి ఉండడంతో మంగళవారం శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం గణేష్ ను అభినందించి మేమేంటో అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయ దీక్ష దివాస్

భువనగిరి రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త



:తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజులు అమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వెలువడి తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిన డిసెంబర్ 9 విజయ దివస్ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీగా వెళ్లి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజు అని,రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరులందరినీ స్మరించుకొని వారికి నివాళులర్పించడం మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిండి మండలంలో నాలుగు పంచాయతీలు ఏకగ్రీవం

డిండి, డిసెంబర్ 9, ప్రభాతవార్త,

డిండి మండలంలో 39 గ్రామ పంచాయతీలకు 4 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కొత్త తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాత్లవత్ నందు ఏకగ్రీవం 5 వార్డులు ఏకగ్రీవం గదరాల్ తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధర్మానాయక్ ఏకగ్రీవం 6 వార్డులు ఏకగ్రీవం. నగర దుబ్బ తండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరంటోతు శిరీష శంకర్ రత్న తండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జయ శ్రావణ్ ఏకగ్రీవ మయ్యాయి. మంగళవారం రోజున 10 నామినేషన్ కేంద్రాల లో గుర్తుల కేటాయింపు జరిగింది.

## యాదవులు ఐక్యంగా అభివృద్ధి సాధించాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

యాదవులు ఐక్యంగా ఉంటూ ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి సాధించాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం మిర్యాలగూడకి వచ్చిన ఆయనకి అఖిల భారత యాదవ సంఘం ప్రతినిధులు స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ విద్యతో నే చైతన్యం వస్తుందని, యాదవసమాజం తమ సంతానాన్ని ఉన్నత విద్యకై ప్రోత్సహించాలని కోరారు. విద్యా వంతులు రాజకీయ ఆర్థిక రంగాల ప్రముఖులు జాతి అభ్యున్నతికి తమ వంతు ప్రోత్సాహం అందించాలన్నారు. సంఘం బలోపేతానికి కృషి చేసిన మిర్యాలగూడ యాదవ సంఘం సభ్యులను అభినందించారు. యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మెండే



సైదులు యాదవ్ అధ్యకతన జరిగిన ఈ కార్యక్రమంలో యాదవ రాష్ట్ర విద్యావంతుల వేదిక కన్వీనర్ డాక్టర్ రమాదేవివెంకట్ యాదవ్, నాయకులు సర్నాల వెంకన్న యాదవ్, దారం మల్లేష్ యాదవ్, కంచు గట్ల లింగయ్య యాదవ్, చింతలచెరువు లింగయ్య యాదవ్, నాగేశ్వరరావు, చేగొండి మురళీ యాదవ్, కొర్రపిడత లింగరాజు యాదవ్, పిన్న బోయిన శ్రీనివాస్ యాదవ్, అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

### సహాయ ఎన్నికల అధికారి శేషగిరి శర్మ

**మిర్యాలగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది ఎలక్షన్ కమిషన్ నిబంధనలు పాటించి ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయాలని మిర్యాలగూడ సహాయ ఎన్నికల అధికారి శేషగిరిశర్మ సూచించారు. మిర్యాలగూడ రైతు వేదికలో మంగళవారం ఆర్వో లకు ఏర్పాటు చేసిన రెండో రోజు శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిక్షణల ను సద్వినియోగం చేసుకొని ఎన్నికల నిర్వహణకి సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్బంగా జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్యయాదవ్ ఆర్ వో లకు ఎన్నికల నియమావళి, ఆదర్శ ప్రవర్తన నియమావళి, పోటీ అభ్యర్థుల లెక్కలు, ప్రచార కార్యక్రమాల పరిశీలన తీరును వివరించడం తో పాటు ఫారం 25 (బాలట్ పేపర్ అకౌంట్) పిఓ డైరీ, పి ఓ డిక్లరేషన్ లను



పూరించడం, కౌంటింగ్ ప్రక్రియతో పాటుగా గెలిచిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రం (ఫామ్ 29 ) జారీ గురించి అవగహన కల్పించారు. బ్యాలెట్ బాక్స్ ల వినియోగం, సీల్ చేసే పద్ధతి ని ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ బాలు నాయక్ శిక్షకులు సైదిరెడ్డి ఎంపీ వో మాతంగి రమేష్,మండల పరిషత్ సూపరిండెంట్ కరుణాకర్ సిబ్బంది ఫెరోజ్ పాల్గొన్నారు.

## ఘనంగా విజయ్ దివస్

**మిర్యాలగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కి కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తూ ప్రకటన చేసిన రోజు పురస్కరించుకొని మంగళవారం బీ ఆర్ ఎస్ శ్రేణులు ఘనంగా విజయ్ దివస్ వేడుకలు నిర్వహించారు. బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం జరిపి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ గా వెళ్లి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయాలని డిమాండ్ చెస్తూ బీ ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ నవంబర్ 29న దీక్ష దివస్ పేరుతో ఆమరణ దీక్ష చేపట్టాడని అన్నారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అంటూ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన కేసీఆర్ దీక్ష కు అప్పటి యూ పీ ఏ ప్రభుత్వం డిసెంబర్ 9న పార్లమెంట్ లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఆమోదం తెలిపిన గొప్ప రోజు అన్నారు. కేసీఆర్ త్యాగ నిరతిని స్మరిస్తూ తెలంగాణ సమాజం ప్రతి ఏటా డిసెంబర్ 9 న



విజయ్ దివస్ ని ఘనంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమములో నాయకులు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, నాగార్జున చారి, నల్లమోతు సిద్ధార్థ, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి.మాజీద్, ఎండి.షెహనాజ్ బేగం, పెద్ది శ్రీనివాస గౌడ్, ఎండి.షోయబ్, కోదాటి రమా, ధనమ్మ, ఉమా, జాని, బాబయ్య, శ్రీనివాస రావు, గంగుల బిక్షం యాదవ్, సాదినేని శ్రీనివాసరావు, ఎర్రమళ్ళ దినేష్, చిర్ర మల్లేష్ యాదవ్,రాష్ట్ర యువ నాయకులు తుమ్మల ఫణికుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### పట్టణ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి

**మిర్యాలగూడ డిసెంబర్ 9 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి అన్నారు.మిర్యాలగూడ మండలం కాల్వపల్లి లో మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని జంగిలి శివలీల కత్తెర గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సహకారంతో గ్రామంలో సుమారు 60 ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించారన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా



అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, జంగిలి లింగయ్య యాదవ్,దామ సైదులు,వీరేపల్లి రామకృష్ణారావు, ,బత్తుల ఆంజనేయులు, మండల వెంకటయ్య, మోహన్ కిరణ్ , జానయ్య, నేరెళ్ల సంజయ్ కుమార్, జంగిలీ గోపి వినోద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాజి పడి కేసులు పరిష్కరించుకునేలా ప్రచారం నిర్వహించాలి

**భువనగిరి రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్.బి.ఐ, కెనరా,తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ఇతర సంస్థల మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి మాధవి లత మాట్లాడుతూ వివిధ కోర్టులలో బ్యాంకు లేదా ఆర్థిక సంస్థలైన చిట్ ఫండ్ సంస్థల ఋణ బకాయిలు, చెక్ బౌన్స్ పెండింగ్ కేసులను గుర్తించి డిసెంబర్ 21న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ లోపు న్యాయ సేవ అధికార సంస్థకు పంపించినట్లయితే మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే వీలుందని ఇరుపక్షాలు సత్వర న్యాయం పొందటానికి అవకాశం ఉంటుందని ,పెండింగులో లేని కేసులను కూడా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని, దీనిపై తగిన ప్రచారం చెయ్యాలని వారికి సూచించారు. అనంతరం మండల పరిధిలోని అనంతారం మహాత్మా జ్యోతిభా పూలే బాలల గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ పథకం పరిధులను అనుసరించి బాలల సంరక్షణ,హక్కులు అంశాలపై తగు సలహాలు సూచనలు అందజేశారు.వసతులను పరిశీలించి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**తిరుమలగిరి డిసెంబరు 9 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లని పూర్తి చేసినట్లుగా ఎంపీడీఓ లాజర్ తెలిపినారు. ఎన్నికల నిర్వహణకు సంబందించి జోనల్ అధికారులతో , స్టేజ్2 అధికారులతో , రూట్ అధికారులతో , కౌంటర్ ఇంచార్జ్ లతో సమావేశమై గ్రామ పంచాయితీ ఎన్నికలలో హోదా వారిగా ఎవరెవరు ఏ పని చేయాలో వివరించడం జరిగింది.ఎన్నికల నిర్వహణకు అందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తహాశీల్దార్ హరిప్రసాద్ , ఎస్సై వెంకట్ రెడ్డి , జోనల్ అధికారులు ఐ.శాంతయ్య , మహేష్ , అశోక్ , మాస్టర్ ట్రైనర్లు కె. అశోక్ రెడ్డి , పి. సైదులు , కె. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ గా చొక్కారపు విజయ్ కుమార్

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 9:**

పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ గా చొక్కారపు విజయ్ కుమార్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి, సుంకరి భిక్షం గౌడ్ లు నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన చొక్కారపు విజయ్ కుమార్ కు సోమవారం హైదరాబాద్ లో నియామక పత్రం అందచేశారు. విజయ్ కుమార్ నియామకం పట్ల నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాల పి ఆర్ టి యు టి ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**తిరుమలగిరి డిసెంబరు 9 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లని పూర్తి చేసినట్లుగా ఎంపీడీఓ లాజర్ తెలిపినారు. ఎన్నికల నిర్వహణకు సంబందించి జోనల్ అధికారులతో , స్టేజ్2 అధికారులతో , రూట్ అధికారులతో , కౌంటర్ ఇంచార్జ్ లతో సమావేశమై గ్రామ పంచాయితీ ఎన్నికలలో హోదా వారిగా ఎవరెవరు ఏ పని చేయాలో వివరించడం జరిగింది.ఎన్నికల నిర్వహణకు అందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తహాశీల్దార్ హరిప్రసాద్ , ఎస్సై వెంకట్ రెడ్డి , జోనల్ అధికారులు ఐ.శాంతయ్య , మహేష్ , అశోక్ , మాస్టర్ ట్రైనర్లు కె. అశోక్ రెడ్డి , పి. సైదులు , కె. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ గా చొక్కారపు విజయ్ కుమార్

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 9:**



పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ గా చొక్కారపు విజయ్ కుమార్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి, సుంకరి భిక్షం గౌడ్ లు నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన చొక్కారపు విజయ్ కుమార్ కు సోమవారం హైదరాబాద్ లో నియామక పత్రం అందచేశారు. విజయ్ కుమార్ నియామకం పట్ల నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాల పి ఆర్ టి యు టి ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన సాకారం చేసిన తల్లి సోనియమ్మ

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు, నాయకులు కోరుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనీయమ్మ అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ సోనియాగాంధీ ఆశీస్సులతో తెలంగాణలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల



అమలు చేస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్ల డం జరుగుతుందన్నారు. భగ వంతుడు ఆమెకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యా లు ప్రసాదించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, తన్నీరు మల్లికార్జున్ రావు, సాముల శివారెడ్డి, ఎండి అజీజ్ పాషా, మన్సూర్ అలీ, సమ్మెట సుబ్బరాజు, జక్కుల మల్లయ్య, గల్లా వెంకటేశ్వర్లు గల్లా, మజీద్, సైదా మేస్త్రి, బొడ్డు గోవిందరావు, ముషం సత్యనారాయణ, గంజి శివ, గొట్టే ముక్కల రాము, ఉప్పాల వెంకటేశ్వర్లు, యోహాన్, జంజీరాల సైదులు, రాయల వెంకటేశ్వర్లు, దిల్, భాస్కర్ క్రాంతి కుమార్, జంజీరాల సైదులు, కోడి ఉపేందర్ రామ్మూర్తి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు




## రామ దూతకు పంచామృత అభిషేకాలు

నేరేడుచర్ల డిసెంబర్ 9 ప్రభాతవా ర్త



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో కొలువైన వాయు పుత్రుడు, రామదూత కుమంగళవారం భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ఆవు పాలు ,ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచదార, తదితరాలతో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించి, తమలపాకులతో, పూలమాలలతో, పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అష్టోత్తరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు, ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మెన్ కొణతం సత్యనారాయణ రెడ్డి , ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, పొనుగోటి జంగారావు, మా శెట్టి సైదయ్య, తాటికొండ వెంకటరెడ్డి, జట్టి వెంకన్న, పెరబోయిన వీరయ్య, సులువ యాదగిరి, కిషోర్, నాగిరెడ్డి, శివ, వెంకట్ రెడ్డి, మన్నెం గురవయ్య, కొణతం విజయలక్ష్మి, పొనుగోటి శోభ,తాటికొండ సునీత, చింతకుంట్ల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## రారామిరెడ్డివెంకట్రామపురం గ్రామసర్పంచ్ ఏకగ్రీవం

మేళ్ళచెరువు డిసెంబర్ 9 ప్రభాతవార్త:



మండలంలోని వెంకట్రామాపురం గ్రామ సర్పంచ్ బేత రామిరెడ్డి, ఉపసర్పంచ్ గా షేక్ కరీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డు సభ్యులుగా 1వ వార్డు చిన్నపంగు సురేశ్, 2 చింతకుంట్ల లక్ష్మారెడ్డి, 3 బేతా వెంకటరెడ్డి, 4 షేక్ నాగుల్ మీరా, 5 షేక్ జోరాబీ, 6 షేక్ ఖాసీంబీ, 7 షేక్ కరీం , 8 కలసాని కళావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామములో ఐకమత్యముగా సర్పంచ్, ఉపసర్పంచ్, అన్ని వార్డులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంధర్భముగా గ్రామప్రజలంతా, గ్రామపెద్దలు, గ్రామకార్యదర్శి, మండల అధికారులు, ఎన్నికల అధికారులు హర్షం వ్యక్తంచేసి అభినందించినారు.

## కెసిఆర్ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర సాధన బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి కెసిఆర్ చేసిన పోరాటం, ఎంతోమంది విద్యార్థుల బలిదానం తోనే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగా ణ రాష్ట్రాన్ని ప్రకటించింద ని బి ఆర్ ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవ ర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ లో తెలంగాణ దీక్ష విజయ్ దివాస్ పురస్కరిం చుకొని స్థానిక నాయకుల తో కలిసి విలేకరుల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని నీళ్ల నిధులు నియామకాలు వస్తాయని ఉద్యమం చేసిన పోరాటయోధుడు కెసిఆర్ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎంతో మంది విద్యార్థులు ఆత్మ బలిదానం చేసిన విషయం లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పాటుకు ఒప్పుకోవడం జరిగిందన్నారు. సోనియా గాంధీ తెలంగాణ విద్యార్థు ల పాలిట బలిదేవతగా ఆయన అభివర్ణించారు. ఉద్యమ సమయంలో ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టిన విషయం కాంగ్రెస్ నేతలకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి నాయకుడు దిక్కు లేక అరువు తెచ్చు కున్న వ్యక్తిని సీఎంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ప్రత్యేక రాష్ట్రాన్ని నాడు టిడిపిలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకించి చంద్రబాబు హయాంలో కేసులు పెట్టిన ఘనత ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి తెలం గాణ గడ్డమీద గులాబీ జెండా రెపరెపలాడటం ఖాయమని పేర్కొంటూ పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటి సి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బెల్లంకొండ అమర్, కె ఎల్ ఎన్ రెడ్డి రహీమా బేగం , పచ్చిపాల ఉపేందర్, రాగి రాజశేఖర్, న్యాయవాది ఇస్లావ త్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వీధి రెండు పంచాయతీలు



నేరేడుచర్ల డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఒకే వీధి రెండు పంచాయతీలు గల గ్రామాలు నేరేడుచర్ల మండలంలో ఉన్నాయి, నేరేడుచర్ల మండలంలోని బోడలుదిన్న,చిల్లేపల్లి గ్రామపంచాయతీలు ఒకే వీధికి రెండువైపులా ఈ రెండు గ్రామపంచాయతీలు ఉన్నాయి, రహదారికి ఒకవైపు బోడలుదిన్న గ్రామము, మరొకవైపు చిల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంట్ల గ్రామం ఉన్నది, ఈ రెండు గ్రామపంచాయతీలు ఒకే వీధికి చెరొక వైపు ఉన్నాయి, ఈ రెండు గ్రామాలకు సరిహద్దు అంతర్గత రహదారి మాత్రమే,బోడలుదిన్నగ్రామపంచాయతీలో 245 పురుషులు, 300 మహిళా ఓటర్లతో మొత్తం 545 ఓటర్లతో 8 వార్డులు ఉన్నాయి, చిల్లెపల్లి గ్రామపంచాయతీలో 740 పురుషులు, 835 మహిళలు మొత్తం 1575 ఓటర్లతో 10 వార్డులు ఉన్నాయి, ఈ రెండు గ్రామాలకు రహదారికి ఒకవైపు బోడలు దిన్న డ్రైనేజీ, మరొకవైపు చిల్లేపల్లి డ్రైనేజీలు ఉండగా ఏ గ్రామ పంచాయతీసిబ్బందిఆగ్రామపంచాయతీ మురుగు కాలువలను పరిశుభ్రం చేస్తున్నారు, ఒకే వీధిలో రెండు గ్రామపంచాయతీలున్నప్పటికీ తమకు ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రజలు పేర్కొన్నారు, ఈ రెండు గ్రామాలను పరిశీలించిన వారికి ఒకటే గ్రామంగా భావిస్తారు స్థానికులు చెపితే కానీ రెండు గ్రామపంచాయతీలు ఉన్నట్లుగా తెలియని వారు గమనించలేరు, ఈ రెండు గ్రామ పంచాయతీలకు ఈనెల 17న మూడవ విడత ఎన్నికలు జరగనున్నాయి

## కందిబండ గ్రామసర్పంచ్ ఏకగ్రీవం

మేళ్ళచెరువు డిసెంబర్ 9 ప్రభాతవా ర్త



మండలంలోని కందిబండ గ్రామసర్పంచ్గా గాయం త్రివేణిగోపిరెడ్డి, ఉపసర్పంచ్ గా రాగుల లింగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డుసభ్యులుగా 1వ వార్డు గడ్డం వెంకట్రావమ్మ, 2 కొండా పూలమ్మ, 3 ముళ్ళగిరి ఆంజనేయులు, 4 అజ్మీర వెంకటనాయక్, 5 ఆసోదు సావిత్రమ్మ, 6 రాగుల లింగయ్య, 7 పత్తిపాటి రమ్య, 8 గాయం గోపిరెడ్డి, 9 పోలె మధు, 10 మిట్టపల్లి అచ్యుతరావు, 11 పొనగండ్ల సైదిరెడ్డి, 12 పొనగండ్ల పుష్ప ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామములో ఐకమత్యముగా సర్పంచ్, ఉపసర్పంచ్, అన్ని వార్డులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంధర్భముగా గ్రామప్రజలంతా, గ్రామపెద్దలు, గ్రామకార్యదర్శి, మండల అధికారులు, ఎన్నికల అధికారులు హర్షం వ్యక్తంచేసి అభినందించినారు.

## ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్ళచెరువు డిసెంబర్ 9 ప్రభాతవా ర్త

స్థానికశ్రీపంచముఖఆంజనేయస్వామి, శ్రీగోదాభూలీల సమేత వెంకటేశ్వర స్వామి, శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవి, భూదేవిసమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి, ప్రియానగర్ కాలనీలోగల శ్రీకోదండరామస్వామి ఆలయాలలో మంగళవారం సంధర్భముగా హనుమాన్ చాలీసా పారాయణములు తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేషఅర్చణలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, మారేపల్లి పవనకుమారాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పొదిల వెంకట్

నేరేడుచర్ల డిసెంబర్ 9 ప్రభాతవార్త



బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నేరేడుచర్ల కు చెందిన పొదిల వెంకట్ నియామకం కాగా నియామక పత్రాన్ని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు మంగళవారం అందజేశారు, ఈ సందర్భంగా పొదిల వెంకట్ మాట్లాడుతూ బీసీ ఉద్యమంలో తన వంతు పాత్ర సమర్థవంతంగా పోషిస్తామని బీసీ ఐక్యతకు కృషి చేస్తానని తెలిపారు తన ఎన్నికకు సహకరించిన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుకు జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబుకు జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య కు జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను కు జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ కు బత్తిని శ్రీనివాస గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు

## ఈనెల 10నుండి15 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు

నేరేడుచర్ల డిసెంబర్ 9 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల పరిధిలోని ఉద్యోగులు మండలంలోని 19 గ్రామపంచాయతీలలో ఓటు ఉండి ఎన్నికల విధుల లో డ్యూటీ ఆర్డర్ వచ్చిన ఉద్యోగులు ఈనెల 10, 12, 13,15 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకోవచ్చని ఎండిఓ సోమ సుందర్ రెడ్డి మంగళవారం తెలిపారు, పోస్టల్ బ్యాలెట్ కు అవసరమైన పత్రాల వివరాలను తెలియజేశారు పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్ ఫారం ఓటరు ప్రకటన గెజిటెడ్ అధికారి సంతకంతో ఫారం ,ఎన్నికల డ్యూటీ ఆర్డర్ జిరాక్స్,ఓటర్ కార్డుజిరాక్స్ వార్డు నంబర్ సీరియల్ నంబర్ తొగ ల పత్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లో సమర్పించి పోస్టల్ బ్యాలెట్ సహాయ కేంద్రంలో ఓటు వేసి వెళ్లవచ్చని తెలిపారు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు

## ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

### ఏర్పాట్లను పరిశీలించిన ఈవో వెంకట్రావు



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 9,ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో వెంకట్రావు మంగళవారం పాతగుట్ట దేవాలయాన్ని సందర్శించి వైకుంఠ ఏకాదశి పర్వదినం ఏర్పాట్లను పరిశీలించారు. రాబోయే వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ప్రధాన దేవాలయంలో నిర్వహించే విధంగానే అద్భుతంగా, శోభాయమానంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా లైటింగ్, పుష్పాలంకరణలు భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కలిగే విధంగా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సూచించారు. తదుపరి అంజనేయస్వామి దేవాలయం మెట్ల మార్గంలో నిర్మాణంలో ఉన్న షెడ్ పనులను పరిశీలించి, పనుల అమలు నాణ్యత ప్రమాణాలతో నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. షెడ్ నిర్మాణానికి దాత శ్రీ జ్ఞానేశ్వర్ కూడా ఈ సందర్శనలో పాల్గొని ఈవో ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సేవాభావాన్ని ప్రశంసించి కృతజ్ఞతలు తెలియజేశారు.తరువాత దేవస్థానానికి చెందిన చౌల్ట్రీలను పరిశీలించారు. గదులలో భక్తుల సౌకర్యం, శానిటేషన్, పరిశుభ్రత, హైజీన్ వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. గదులలో నీటి గీజర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, పాత మ్యాట్రేసులు, దిండ్లు మరియు ఇతర సౌకర్యాలను తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, ప్రతి గది ఎల్లప్పుడూ శుభ్రంగా ,ఆరోగ్యకరంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల సౌలభ్యం బస్ స్టాండ్ వద్ద రూమ్ ఎంక్వైరీ కౌంటర్ ఏర్పాటు చేయాలని, నైట్ ఎంక్వైరీ ఆఫీసర్‌ను నియమించాలని ఆదేశించారు.అలాగే సమర్థవంతమైన శుభ్రత కోసం చౌల్ట్రీలలో వాక్యూం క్లీనర్లను వినియోగంలోకి తేవాలని సూచించారు. గదుల్లో ఏవైనా సమస్యలు లేదా మరమ్మతులు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, రూమ్ ఎంక్వైరీ కౌంటర్‌లో ఫిర్యాదు రిజిస్టర్ నిర్వహించి అందులో నమోదు చేసిన అంశాలను తక్షణమే పరిష్కరించాలని కూడా ఆదేశించారు.ఈ సందర్భంగా సిబ్బందికి కఠిన హెచ్చరిక చేస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, సేవా వ్యవస్థలో నిర్లక్ష్యం అస్సలు ఊరుకోబోమని స్పష్టం చేశారు. శానిటేషన్, పరిశుభ్రత, భక్తుల సౌకర్యాలు మరియు సేవా ప్రమాణాల విషయంలో ఎటువంటి లోపాలు ఉండరాదని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.

## ప్రభుత్వ విప్ ఐల్లయ్య ఎన్నికల ప్రచారం

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 9,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పల్లు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా సైదాపూర్,మాసాయిపేట ,గౌరయి పల్లి,సాధువేల్లి, కాచారం, ధర్మారెడ్డి గూడెం,చిన్న కందుకూరు,పెద్దకందుకూరు, చోల్లేరు,వంగపల్లి,రామాజిపేట, గ్రామాల్లో కొనసాగింది.ఈ సందర్భంగా బీర్ల ఐల్లయ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి గ్రామాలను ప్రజా పాలనలో అభివృద్ధి చేసుకుందామన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి. సంక్షేమ పథకాలే కాంగ్రెస్ మద్దతు తెలిపిన సర్పంచ్, వార్డు అభ్యర్థులను గెలిపించాలనారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. గత పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయని ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే అమలు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయని ప్రజలు చెప్తుంటే సంతోషంగా ఉందన్నారు. మతం పేరుతో బీజేపీ, అక్రమంగా సంపాదించిన సొమ్ముతో బీఆర్ఎస్ గెలవాలని చూస్తోందన్న ఆయన.. బీఆర్ఎస్, బీజేపీ ప్రలోభాలకు ప్రజలు లొంగబోరని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో నియోజకవర్గంలో 90 శాతానికి పైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతులకు బీమా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్టు వివరించారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాంతాల లక్ష్యమని,గ్రామీణ అభివృద్ధి,ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రభావంతో ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారని, ప్రతి ఒక్కరికీ పార్టీ ఎల్లపుడు తోడుగా ఉంటుంది అన్ని అయన తెలిపారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



**రాజాపేట డిసెంబర్ 9 ప్రభాతవా**

ృఈనెల 11వ తేదీ గురువారం నాడు జరుగు గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మంగళవారం రాజాపేట మండలంలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం మీనాక్షి ఫంక్షన్ హాల్ ను సందర్శించి సూచనలు ఇచ్చారు. మండల అభివృద్ధి అధికారి నాగవేణి కి, మండల విద్యాధికారి చందా రమేష్, మండల పంచాయత్ అధికారి ఆవుల కిషన్, మండల పర్యవేక్షకులు ఇన్నారెడ్డి లకు ఎన్నికల గురించి తగు సూచనలు చేసి ఎన్నికలు సజావుగా జరగాలని ఆదేశించారు. మండలానికి కేటాయించబడిన జోనల్ అధికారులు బస్సులు వివరములు రోడ్డు వివరములు పోలింగ్ స్టాఫ్ పిఒ, ఓపిఒ, స్టేజ్ టు అధికారుల వివరములు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. రాజపేట మండలంలో మొత్తం 16 రూట్లలో 16 బస్సులను ఏర్పాటు చేసినట్లు నాలుగు జోన్లుగా విభజించి 230 పిఒలు 230 ఓపిఒ లను 25 స్టేజ్ టు ఆఫీసర్లను నియమించినట్లు ఎంపీడీవో చెప్పారు.

## డప్పు కొట్టుకుంటూ డప్పురాజు ప్రచారం

**రాజాపేట డిసెంబర్ 9 ప్రభాతవా**

రాజపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో 12 వ, వార్డు నుండి డప్పురాజు భార్య కవితను పోటీలో నిలిపిన రాజు డప్పు కొట్టుకుంటూ తన ప్రచారాన్ని వినూత్న రీతిలో చేపట్టారు. 12వ వార్డులో ఓటర్ల వద్దకు వెళ్లి ౧ ఓటు వేయాలని కోరారు.

## రేణికుంట, బేగంపేట గ్రామాల్లో ఐలయ్య ప్రచారం

**రాజాపేట డిసెంబర్ 7 ప్రభాతవా**

రాజాపేట మండలం బేగంపేట రేణిగుంట గ్రామాలలో మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 09,ప్రభాతవార్త:**

యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఇట్టి ఆకు పూజలో భక్తులు,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు.స్వామి వారి రోజు ఆదాయంలో భాగంగా మంగళవారం 20లక్షల 50వేల 289రూపాయలు ఆదాయం వచ్చినట్టు దేవస్థానం అధికారులు తెలిపారు.

## జీవం దాన్ సంస్థకు అవయవాల దానం

**మోటకొండూర్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన పల్లపు ప్రశాంత్ ( 27 ) రాయగిరి వద్ద ఈనెల 4న తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో వైద్యులు బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారు. మానవతా విలువలను నిలబెట్టు తూ, ప్రశాంత్ కుటుంబసభ్యులు ఆయన అవయ వాలను జీవం దాన్ సంస్థకు అంద జేశారు. ఈ మహోన్నత నిర్ణయం మరో కొంతమందికి కొత్త జీవితం అందించింది.మృతుడికి భార్యతో పాటు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. ఈ విషాదకర ఘటనపై గ్రామస్థులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# యాదగిరి గుట్ట వార్త

## కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి...



**ఆలేరు,డిసెంబర్ 9,ప్రభాతవా ర్త**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్,వార్డ్ మెంబర్ అభ్యర్థుల గుర్తుల పై ఓటేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామస్తులను రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి కోరారు. మంగళవారం ఆలేరు మండలంలో గుండ్ల గూడెం, శారజీపేట, కొల్లూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ చిలుక కిష్టయ్య, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, కంద్రాజ్ శివ, ఇంచార్జ్ లు ఎండీ సలీం,బీజాని భాస్కర్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో పలకలు పంపిణీ.



**..ఆలేరు, డిసెంబర్ 9,ప్రభాతవా**

సోనియాగాంధీ 78 జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆలేరు మున్సిపల్ రెండో వార్డు బుడగ జంగాల కాలనీలో వాన రాసి మార్క్ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లో పలకలు ఫీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణను ఇచ్చిన నాయకురాలు, సోనియమ్మను తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ తమ హృదయాలలో నిలుపుకుంటామన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి మాట నిలబెట్టి రాష్ట్రాన్ని అందించిన ఆమె సేవ మరువలేనిది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎజాస్, కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, నీలం వెంకటస్వామి, ఎగ్గిడి శ్రీశైలం, మోతె మల్లయ్య, మోతె వెంకటేష్, కంసాని మహేష్, మోతె దావీద్, వానరాశి మత్తయ్య, మోతె తిరుపతి, స్కూల్ టీచర్ ఝాన్సీ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**రాజాపేట, డిసెంబర్ 9 ప్రభాతవా**



రాజపేట మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పండ్లు, స్వీట్లు పంచారు .కాంగ్రెస్ పార్టీ రాజపేట మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ గారి ఆమరణ నిరాహార దీక్ష ఫలితమే విజయ్ దివాస్

**తుంగతుర్తి,డిసెంబర్9. ప్రభాతవా**

కెసిఆర్ గారి ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 .2009 నాడు చరిత్రలోనిలిచిపోయే రోజు అని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కోసం కెసిఆర్ గారు తొక్కని గడప మొక్కని బండరాయి లేదని తెలంగాణ రాష్ట్రం తెచ్చిడో కెసిఆర్ సచ్చుడో అని సిద్దిపేట లో ప్రకటించారని అన్నారు 2009. డిసెంబర్ 9న పార్లమెంటులో అప్పటి హోం మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారని కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9 వ తారీకు విజయ్ దివాస్ అని అన్నారు దీనిని పురస్కరించుకొని మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పాలభిషేకం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజలలోకి తీసుకువెళ్లాలని అన్నారు పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. మండలంలో గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ



హయాం లోనే జరిగిందని గుర్తు చేశారు పదేళ్లలో ఏనాడూ లేని యూరియా కష్టాలు కాంగ్రెస్ పాలనలో మళ్లీ కనిపించాయని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలుచుకొని బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, ఎస్ ఏ రజాక్, మాజీ ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, నాయకులు పులుసు యాదగిరి, వివిధ మండలాల అధ్యక్షులు రఘునందన్ రెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మురిసెట్టి ఉపేందర్, సోమేశ్వర్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఓట్ల యుద్ధంగెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ప్రచారం

**గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం**
**11న తొలి విడత ఎన్నికలు'**
**'వలస ఓటర్లను రప్పించేందుకు నేతల ప్రయత్నాలు**

**తిరుమలగిరి డిసెంబర్ 9 ప్రభాతవార్త.**

11న జరుగునున్న మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలతో పల్లెల్లో సందడి నెలకొంది. గెలుపే లక్ష యంగా అభ్యర్థులు తమ అను యాయులతో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అభ్యర్థులు తనువిజయం కోసం అభివృద్ధి వాగ్దానాలు చేస్తూనే ఓటర్లు లేవనెత్తిన సమస్యలకు సమా ధానం చెబుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో



గెలుపు కష్టమని, బంధు త్వాలు, కులాలు వార్డుల వారిగా ఓటర్లను లెక్కించే పనిలో అభ్యర్థులు నిమగ్న మయ్యారు. అదేవిధంగా వలస వెళ్లిన ఓటర్లను స్వగ్రామానికి రప్పించుకునే ఏర్పాట్లు చేస్తున్నారు. చిన్నాచితక గ్రామపంచాయతీలకు 10 లక్షలకు పైగా ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీతో పాటు ప్రత్యర్థి పార్టీ వ్యూహాలను ఎదుర్కోవడానికి అభ్యర్థులు లెక్కలు వేస్తు ముందుకు సాగుతున్నారు. ఈ సమయంలో పాలక ప్రతిపక్ష పార్టీలు తమ బలాన్ని పెంచుకోవడానికి కండువాలను మార్పిడిని తీవ్రతరం చేశారు. నియోజకవర్గాల్లో పార్టీల మధ్య విభేదాలు అశాంతి నాయకుల కండవాల మార్పిడి ఉధృతంగా సాగుతుంది. గ్రామపంచాయతీ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలను తలపిస్తున్నాయి. చిన్నచిన్న గ్రామపంచాయతీలో అభ్యర్థులు పెద్దపెద్ద హామీలు ఇస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఇంటి పనులు, ఇతర ఆదాయ వనరులు ఏ మేరకు ఉంటాయో కనీస అవగాహన లేకుండా కొందరు అభ్యర్థులు హామీలతో పత్రాలు ముద్రించి పంచుతున్నారు. మరి కొంతమంది అభ్యర్థులు సొంత డబ్బులతో ప్రజలకు చేసే సేవల గురించి చెప్తున్నారు. అయితే అభ్యర్థులు చేస్తున్న వాగ్దానాలు, హామీలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. సాధ్యం కానీ, స్థాయికి మించి హామీలు ఇవ్వడమేంటని గ్రామ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు ఏలాగైనా గెలిచి తీరాలని లక్ష యంతో ప్రచారం ముమ్మరం చేశారు. మొదటి విడత ఈనెల 11న, రెండో విడత 14న, మూడో విడత ఎన్నికలు 17న జరగనున్నాయి. ముఖ్యంగా రెండు పార్టీల మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రధానంగా అధికార పార్టీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ జరగనుంది. ఇప్పటికే జిల్లాలోని పలు గ్రామపంచాయతీలో ప్రచార పర్వం ప్రారంభమైంది. ఆశావాహులు ఎవరికి వారు ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల గుర్తు లేకపోయినా ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు తీవ్ర ప్రయత్నాలు మొదలయ్యాయి. అభ్యర్థులకు కేటాయించిన గుర్తులతో గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారాలను కొనసాగిస్తున్నారు. కనిపించిన ప్రతి ఒక్కరికి గుర్తులు చూపిస్తూ తమకే ఓటు వేయాలని అభ్యర్థులు, నాయకులు ప్రచారం చేస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థులు కూడా ప్రచార పోరు ముమ్మరం చేశారు. మొదటి ఎన్నికలు ఈనెల 11న జరగనుండడంతో రాత్రి పగలు ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో కుల పెద్దలు, పటేళ్లు, నాయకులతో మంతనాలు జరుపుతున్నారు విజయమే లక్ష యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నారు. పంచాయతీ పోరు రసవత్తరంగా సాగుతుంది. అత్యధిక గ్రామపంచాయతీలు షెడ్యూల్ తెగలు ఎస్టీలకు రిజర్వు కావడంతో గిరిజన నేతలు స్త్రీలతో జతకట్టి గెలుపు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదేమైనా ఓటర్లను మచ్చగా చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మారంగా చేస్తున్నారు. పోలింగ్ బూత్ల వారిగా ఓట్లను సామాజిక వర్గాల వారీగా వారి మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గెలుపు ఓటములపై ప్రభావం చూపే వార్డులపై ప్రత్యేక దృష్టి సారించారు.

## మొదటివిడత,గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సంసిద్ధం

**.సూర్యాపేట, డిసెంబర్ 09,**

ప్రభాతవార్త:మొదటివిడత, గ్రామపంచాయతీ, ఎన్నికలనిర్వహణకు, సంసిద్ధ ంగా ఉన్నట్లు గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ,ఐఏఎస్ అధికారి రవి నాయక్ రాష్ట్ర, ఎన్నికల కమిషనర్ రాణికుమిదినికి ,తెలిపారు. మంగళవారం రాష్ట్రా ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలకులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో మొదటి విడతన ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కాకుండా, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, మైక్రో అబ్జర్వర్లకు సైతం శిక్షణ ఇచ్చామని తెలిపారు. పోలింగ్ రోజున రిపోర్టులు పంపించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బృందాలను ఏర్పాటు చేశామని, పోలింగ్ తర్వాత కౌంటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, ఉపసర్పంచ్ ఎన్నికలకు సైతం ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ నరసింహా మాట్లాడుతూ మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని




మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికల సందర్భంగా కలెక్టర్లు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు మరోసారి సమీక్షి ంచుకోవాలని, ఇందుకు అవసరమైన టీమ్స్, వారికి అందజేసే ఫారాలు, వెబ్ కాస్టింగ్, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల ప్రచారం ముగింపు, మద్యంపై నిషేధం, ఓటర్లు ఓటు వేసేందుకు 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని చూపించే విషయం అన్నింటిపై, సమీక్షి ంచారు .ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు టి పోల్ లో ఉంచాలని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు హుస్సేన్, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, జెడ్పి సీఈవో వి.వి. అప్పారావు, ఎక్సైజ్ సూపరింటిండెంట్ లక్ష మ్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

సూర్యాపేట వార్త

## ఒటర్ స్లిప్పులు పంపిణీ చేసిన బిఎల్వోలు



**తుంగతుర్తి . డిసెంబర్ 9. ప్రభాత వా**

ఈనెల 11 జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు ఓటర్ స్లిప్పులు అందించే కార్యక్రమాన్ని మంగళవారం గ్రామాలలో బి ఎల్ ఓ లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ప్రతి ఒక్కరు తమకు ఇచ్చిన ఓటర్ స్లిప్పును తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు పాల్గొన్నారు.

## తండ్రి గెలుపు కోసం అమెరికా నుండి తనయుడు రాక



**తుంగతుర్తి . డిసెంబర్ 9. ప్రభాత వా**

మండల పరిధిలోని అన్నారం గ్రామంలో తండ్రి గెలుపు కోసం మంగళవారం తనయుడు శ్యాం ప్రసాద్ రెడ్డి అమెరికా నుండి వచ్చి ఇంటింటి ప్రచారం చేస్తున్నాడు. తన తండ్రి శ్రీనివాసరెడ్డి గెలిస్తే గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చాడు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజ్ సమస్యను. కోతుల సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తాసిల్దారు



**తిరుమలగిరి డిసెంబర్ 9 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న చింతలకుంట తండా తొండ, వెలిశాల, బండ్లపల్లి, గుండెపూరి మామిడాల గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తిరుమలగిరి మండల తాసిల్దార్ హరిప్రసాద్ మంగళవారం నాడు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు ఆయన వెంట ఆర్ ఐ లు జోర్జెరెడ్డ్ సుజిత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు జీపీవో లు పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికీ అన్ని సౌకర్యం కల్పించాలని ఆయన సూచించారు.

## గ్రామాభివృద్ధికి ప్రత్యేక విజన్ తో పని చేస్తా

**మిర్యాలగూడ, డిసెంబర్ 9. ప్రభాతవార్త:.**

గ్రామాభివృద్ధే లక్ష ్యంగా అందరి సహకారంతో ప్రత్యేక విజన్ తో పనిచేస్తానని మిర్యాలగూడ మండలం తుంగపాడు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బెడుదూరి వెంకట్ రెడ్డి అన్నారు. ఈనెల 14న నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు నీరాజనాలు పట్టి హర్షతి రేఖాలతో బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పనతో పాటు పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరువయ్యేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యనిర్వాహ క అధ్యక్షులు కంచు గట్ల



లింగయ్య యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు సూదిరెడ్డి శేఖర్ రెడ్డి, బలరాం నాయక్, మచ్చ వెంకన్న,రెమడాల శ్రీనివాస్, సజ్జల అనంత రెడ్డి, శా గం కరుణాకర్ రెడ్డి, మచ్చ సైదులు, విజయమ్మ, ధనలక్ష్మి ్రీ తదితరులున్నారు.

## ప్రజా ప్రభుత్వంతోనే గ్రామ అభివృద్ధి

### కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09**



రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాలలో కూడా అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మండలంలో అన్ని గ్రామాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపుకు, పట్టణ కేంద్రంలో నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జేరిపోతుల భరత్, వార్డు సభ్యులకు మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో మార్పు రావాలని,యువత రాజకీయాల్లో ముందుకు వచ్చి ప్రజాసేవకు పెద్దపీట వేయాలని ఆయన అన్నారు. ప్రజలు కూడా కొత్తవారికి అవకాశం ఇచ్చి అన్ని రంగాలలో అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మండలంలో అన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో కీలకమని ఈ సందర్భంగా ఆయన వివరించారు.ఇప్పటికే పట్టణంలో 200 ఇందిరమ్మ ఇల్లు కేటాయించామని, పనిచేసే వ్యక్తినే గెలిపించాలని భరత్ కు అన్ని వర్గాల ప్రజల అండదండ ఉండాలని, పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంని విధ్వంసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం జరిగిన నష్టాన్ని పూడుస్తూ అభివృద్ధిని ఉరక లెక్కిస్తూ అన్ని రంగాలలో రాష్ట్ర అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తుందని అన్నారు. సర్పంచ్ అభ్యర్థి జెర్రిపోతుల భరత్ మాట్లాడుతూ సర్పంచ్ అంటే పదవి కాదు అది ఒక బాధ్యత అని,మన గ్రామం మీద ఉన్న తన బాధ్యతను గుర్తు చేస్తూ మన గ్రామంలో ఉన్న పద్నాలుగు వార్డుల సమస్యల గురించి మాట్లాడుతూ సీ.సీ రోడ్ల ,లైటింగ్ సమస్యలు , విద్యుత్ వైర్ల గురించి,చౌట బావిలో ఉన్న త్రాగునీటి సమస్య గురించి , జాల్గళ్లలో వర్షాలు వస్తే వచ్చే కాలువ గురించి ,డ్రైనేజీ వ్యవస్థ వాటి వాళ్ళ వచ్చే దోమల సమస్య ,గ్రామంలో ఉన్న చెత్తాచెదరాలు,దోమల సమస్య వల్ల వచ్చే జ్వరాల గురించి తన బాధ్యతను గుర్తు చేస్తు మాట్లాడారు. నార్కెట్పల్లికి కావాల్సి న సౌకర్యాలు, ఎమ్మెల్యే మంజూరు చేసిన 200ఇందిరమ్మ ఇళ్ల గురించి వివరించారు. అదేవిధంగా నార్కెట్పల్లి కి కావాల్సి న సౌకర్యాలను సమకురుస్తాము అని జిల్లా మంత్రి మాట ఇచ్చిన విషయం వ్యక్త పరిచారు. ప్రజల అందరి ముందు తనని ఎన్నుకుంటే ఈ సమస్యలకు పరిష్కారం తీసుకువస్తా అని వాగ్దానం చేసారు . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా నాయకులు బండ సాగర్ రెడ్డి, ఏనుగుల దొరి సర్పంచ్ అభ్యర్థి రేగట్టే రజిత వెంకట్ గోపాల్ రెడ్డి, వెల్లంల సర్పంచ్ అభ్యర్థి చిరుమర్తి ధర్మయ్య, చౌడంపల్లి సర్పంచ్ అభ్యర్థి దామెర సుధా నవీన్, కొండపాక గూడెం అభ్యర్థి తిరుగుడు నగేష్, చిన్న నారాయణపురం గ్రామ అభ్యర్థి మెరుగు అనిత సత్తయ్య, వార్డు సభ్యుల అభ్యర్థులు,మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, అభ్యర్థుల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రజా ప్రభుత్వంతోనే గ్రామ అభివృద్ధి

### కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాలలో కూడా అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మండలంలో అన్ని గ్రామాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపుకు, పట్టణ కేంద్రంలో నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జేరిపోతుల భరత్, వార్డు సభ్యులకు మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో మార్పు రావాలని,యువత రాజకీయాల్లో ముందుకు వచ్చి ప్రజాసేవకు పెద్దపీట వేయాలని ఆయన అన్నారు.
ప్రజలు కూడా కొత్తవారికి అవకాశం ఇచ్చి అన్ని రంగాలలో అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మండలంలో అన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో కీలకమని ఈ సందర్భంగా ఆయన వివరించారు.ఇప్పటికే పట్టణంలో 200 ఇందిరమ్మ ఇల్లు కేటాయించామని, పనిచేసే వ్యక్తినే గెలిపించాలని భరత్ కు అన్ని వర్గాల ప్రజల అండదండ ఉండాలని, పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంని విధ్వంసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం జరిగిన నష్టాన్ని పూడుస్తూ అభివృద్ధిని ఉరక లెక్కిస్తూ అన్ని రంగాలలో రాష్ట్ర అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తుందని అన్నారు. సర్పంచ్ అభ్యర్థి జెర్రిపోతుల భరత్ మాట్లాడుతూ సర్పంచ్ అంటే పదవి కాదు అది ఒక బాధ్యత అని,మన గ్రామం మీద ఉన్న తన బాధ్యతను గుర్తు చేస్తూ మన గ్రామంలో ఉన్న పద్నాలుగు వార్డుల సమస్యల గురించి మాట్లాడుతూ సీ.సీ రోడ్ల ,లైటింగ్ సమస్యలు , విద్యుత్ వైర్ల గురించి,చౌట బావిలో ఉన్న త్రాగునీటి సమస్య గురించి , జాల్గళ్లలో వర్షాలు వస్తే వచ్చే కాలువ గురించి ,డ్రైనేజీ వ్యవస్థ వాటి వాళ్ళ వచ్చే దోమల సమస్య ,గ్రామంలో ఉన్న చెత్తాచెదరాలు,దోమల సమస్య వల్ల వచ్చే జ్వరాల గురించి తన బాధ్యతను గుర్తు చేస్తు మాట్లాడారు. నార్కెట్పల్లికి కావాల్సి న సౌకర్యాలు, ఎమ్మెల్యే మంజూరు చేసిన 200ఇందిరమ్మ ఇళ్ల గురించి వివరించారు. అదేవిధంగా నార్కెట్పల్లి కి కావాల్సి న సౌకర్యాలను సమకురుస్తాము అని జిల్లా మంత్రి మాట ఇచ్చిన విషయం వ్యక్త పరిచారు. ప్రజల అందరి ముందు తనని ఎన్నుకుంటే ఈ సమస్యలకు పరిష్కారం తీసుకువస్తా అని వాగ్దానం చేసారు . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా నాయకులు బండ సాగర్ రెడ్డి, ఏనుగుల దొరి సర్పంచ్ అభ్యర్థి రేగట్టే రజిత వెంకట్ గోపాల్ రెడ్డి, వెల్లంల సర్పంచ్ అభ్యర్థి చిరుమర్తి ధర్మయ్య, చౌడంపల్లి సర్పంచ్ అభ్యర్థి దామెర సుధా నవీన్, కొండపాక గూడెం అభ్యర్థి తిరుగుడు నగేష్, చిన్న నారాయణపురం గ్రామ అభ్యర్థి మెరుగు అనిత సత్తయ్య, వార్డు సభ్యుల అభ్యర్థులు,మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, అభ్యర్థుల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ ఫలాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచి, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసి నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో భారీ రోడ్ షో నిర్వహించారు. నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ గెలుపుకి ప్రజలు సహకరించి ఆయన సేవ గుణాన్ని గుర్తించిన వారు ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.నార్కెట్పల్లి మండలంలో దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ప్రతి ఒక్కరికి నోట్లో నాలుకలా మెలిగే వ్యక్తి అని, ఇది ప్రజలంతా ఎరిగిన సత్యమేనని ఆయన అన్నారు. గతంలో పలు రకాల పదవులను చేపట్టి ప్రజలకు సేవలు అందించారని, పదవులు లేకున్నా ప్రజల మనిషి గానే మెలిగారని అటువంటి వ్యక్తి గ్రామ పెద్ద అయితే ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో ప్రజలు గెలిపించాలని ఆయన కోరారు. మండలంలోని గ్రామాల్లో మరింత ప్రగతి సాధించాలంటే పార్టీ మద్దతుతో బరిలో ఉన్న అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి,పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి,చెరువు గట్టు దేవాలయ మాజీ చైర్మన్ మేకల రాజిరెడ్డి,ధర్మకర్త పసునూరి శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు దూదిమెట్ల స్రవంతి వెంకన్న, దుబ్బాక పావని శ్రీధర్,పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,బరిలో ఉన్న అభ్యర్థులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో మలుపుతిరిగిన తెలంగాణ ఉద్యమం

**డిసెంబర్ నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09**

సబ్బండ వర్గాల పోరాటం, వేలాది మంది విద్యార్థుల త్యాగం, అమరుల రక్తసిక్త యజ్ఞం, ముఖ్యంగా కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పాలకవర్గం కదిలి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రక్రియ ప్రారంభించిన రోజుకు నేడు 16 ఏళ్లు పూర్తయ్యాయి.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ పరిసరాల్లో అమరుల త్యాగాల ప్రతీక అయిన డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పిస్తూ బిఆర్ఎస్వీ నేతలు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ కేసీఆర్ ఒక్క పిలుపుకే రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి శక్తి ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించిందని, తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులే ప్రధాన బలగం, ప్రజాస్వామ్య పోరాటానికి మూలస్తంభం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు గాదే శివకుమార్, దినేష్, అశోక్, నందిని, పల్లవి, అక్షి త తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుచర్ల మండలంలో రంగంలో నిలిచిన అభ్యర్థులు వీరే

**.ముగిసిన ఉపసంహరణ ఘట్టం...**

**...మూడు పంచాయతీలు ఏకగ్రీవం...**

**...16 పంచాయతీల్లో 46 మంది అభ్యర్థులు**

నేరేడుచర్ల డిసెంబర్ 9 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలో పంచాయతీమూడవ విడత పంచాయతీ ఎన్నికలలో కీలక నామినేషన్ల ఘట్టం ముగిసింది. మండలంలో మంగళవారం సర్పంచ్ ల ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థుల లెక్క తేలింది. మండలంలో 19 గ్రామ పంచాయతీలకు గాను మూడు పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 16 గ్రామ పంచాయతీల్లో 46 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో అభ్యర్తులకు గుర్తులను కేటాయించారు. ఫత్తేపురం, బూర్గులతండా, పులగంబండ తండా పంచాయతీలు సర్పంచ్ లు ఏకగ్రీవం కాగా ఆయా రాజకీయ పార్టీలు బలపర్చిన అభ్యర్థులు వివురాలు ఇలా పెంచికల్ దిన్నలో కొత్త పల్లి సైదులు (కాంగ్రెస్) నర్సింగ్ చిన్న సోమయ్య (బీఆర్ఎస్), ఇంజమూరి వెంకటయ్య(టీడీపీ), కందులమురళి, జానల్ దిన్న గజ్జి సరిత (కాంగ్రెస్) లంజపల్లి లక్ష్మమ్మ (బీఆర్ఎస్), తక్కెళ్ళ నాగార్జున (ఇండిపెంట్), వైకుంఠాపురం బెజ్జం భవానీ (బీఆర్ఎస్), నామా రంజిత్ కుమార్(కాంగ్రెస్), దిర్శించర్ల పొర్దనబ్బోన నాగరాజు (బీఆర్ఎస్), బుర్రి శ్రీను (కాంగ్రెస్), కందులవారిగూడెం ఉట్కూరి మాధవరెడ్డి, కందుకూరి సత్యనారాయణ రెడ్డి , దాచారం ఆదిమల్ల బాబు, చింతకుంట్ల వీరా రెడ్డి(బీఆర్ఎస్), పేరువాళ్ల లింగా రెడ్డి(కాంగ్రెస్), బోగిళ్ల చిన్న బిక్షం, మందడి చిన్న పిచ్చమ్మ, బోడల్ దిన్న వంగాల ఊషారాణి, వంగాల సుజాత, కల్లూరు, చలసాని మంజుల (కాంగ్రెస్), నందిపాలి నాగవేణి (బీఆర్ఎస్), నందిపాటి మోనిక, పల్లెపంగ దివ్యశ్రీ(బిజేపీ), ఎల్లారం దిండిగల అన్నపూర్ణ (బీఆర్ఎస్) దిండిగల వనజ (కాంగ్రెస్), ముకుందాపురం పల్లె ఎల్లమ్మ (బీఆర్ఎస్), పల్లె కోటేశ్వరి, పల్లె వెంకటమ్మ (కాంగ్రెస్) పల్లె విశ్రాంతి, పగిడిపల్లి సంధ్య, రోళ్ళవారిగూడెం బానోతు విజయ (కాంగ్రెస్), భానోతు సంధ్య (బీఆర్ఎస్), చిల్లేపల్లి కొడిద అపర్న (కాంగ్రెస్), ఎక్కలూరి విజయ, తిప్పన నాగమ్మ, మద్దురి సైదమ్మ, లాల్ లక్ష్మీపురం గంజాయి శ్రీనివాస్, పర్వతం చిన్న వెంకన్న (కాంగ్రెస్), ఎడవల్లి నరేశ్ (బీఆర్ఎస్), మేడారం పారేపల్లి సత్యనారాయణ (కాంగ్రెస్), కట్టా మధు (సీపీఎం), బక్కయ్యగూడెం శానం సుభద్ర(బీఆర్ఎస్), కర్నం రామనర్సు (కాంగ్రెస్), సోమారం బీంశెట్టి శ్రీనివాస్ (బీఆర్ఎస్), షేక్. రహీముద్దిన్(కాంగ్రెస్) అభ్యర్థులు రంగంలో ఉన్నారు.

## నేరేడుచర్ల మండలంలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం

నేరేడుచర్ల డిసెంబర్ 9 ప్రభాతవార్త





నేరేడుచర్ల మండలంలో 19 గ్రామ పంచాయతీల గాను మూడు గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, పులగం బండ తండ సర్పంచ్ గా భానోత్ మంగ, ఫతేపురం సర్పంచ్ ఎదుల సుజిత, బూర్గుల తండా సర్పంచ్ గా మాలోత్ నాకు నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, పులగంపడ్డ తండా సర్పంచ్ మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఫతేపురం, బూర్గుల తండా సర్పంచులతోపాటు వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, పత్తేపురం వార్డు సభ్యులుగా చిత్రం లక్ష్మణ్, వట్టెపు పద్మ, మచ్చ గోపాల్, చింతకుంట్ల రాజేష్, రాచూరి శ్రీలత, కనుకోట్ల అనురాధ, మచ్చ రమణ, ఆరే సైదులు, బూర్గుల తండా వార్డు సభ్యులుగా మాలో బండారి, ఆదోత్ సిద్దు, మాలోత్ నాగు, బానోత్ సైదమ్మ, మాలోతు బాలామణి, మాలోతు భాష, మాలోతు జ్యోతి, మాలోతు సుజాత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## గరిడేపల్లి లో 68 మంది పోటీ

గరిడేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :

గరిడేపల్లి మండలంలో మంగళవారం ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం 25 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచుల అభ్యర్థులుగా 68 మంది బరిలో నిలిచారు. మండలంలో మొత్తం 33 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ పదవి కోసం 228 మంది నామినేషన్లు దాఖలు చేయగా స్క్రూట్ ని అనంతరం 156 నామినేషన్లు స్వీకరించారు. వీరిలో 80 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు 68 మంది బరిలో నిలిచారు. 33 గ్రామపంచాయతీలో 8 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా సర్పంచ్ లను ఎన్నుకోవడంతో మిగిలిన 25 గ్రామపంచాయతీ ల పరిధిలో 68 మంది సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో నిలిచారు.

## 94 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు సద్వినియోగం



మునగాల ,డిసెంబర్ 9, ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 94 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉద్యోగులు సద్వినియోగం చేసుకున్నట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయ్యాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక నిర్వహణలో విధులు నిర్వహించే ఉద్యోగులు 117 మంది దరఖాస్తు చేసుకొని అందులో 94 మంది ఓట్లు సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 10 వరకు దరఖాస్తు చేసుకొని 12 వరకు ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులకు ఓటర్లు పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండల వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్టు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గరిడేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పొనుగోడు గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన జలగం సిద్దయ్య (45) అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై వెళుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కల్టివేటర్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన సిద్దయ్యను ఆసుపత్రికి 108 లో తరలించి చికిత్స అందిస్తుండగా చనిపోయినట్లు తెలిపారు. సిద్దయ్య గడ్డిపల్లి నుంచి గరిడేపల్లి వైపుకు మోటార్ సైకిల్ పై వస్తుండగా ముందుగా కల్టివేటర్ తో వెళుతున్న ట్రాక్టర్ ను ప్రమాదవశాత్తు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. చనిపోయిన సిద్దయ్య అప్పన్నపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో 7వ వార్డు సభ్యునిగా పోటీ చేస్తున్నారు. ఊహించని విధంగా రోడ్డు ప్రమాదంలో సిద్దయ్య చనిపోవడం పట్ల గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.

## మూడు పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం

పాలకవీడు,నవంబర్,9, ప్రభాతవార్త

పాలకవీడు మండలంలో మూడు గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం అయ్యాయి 1,గుడుగుంట్లపాలెం 2,మిగడం పహాడ్ తండా,3,హన్మయ్య గూడెం, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు ఆయా గ్రామ ప్రజలకు వివిధ పార్టీలకు నాయకులకు గెలిచిన అభ్యర్థులు కృతజ్ఞతులు తెలిపారు.

## గరిడేపల్లిలో ఏకగ్రీవ సర్పంచులు వీరే

గరిడేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :



గరిడేపల్లి మండలంలో మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 8 మంది సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా 8 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మండలంలో మొత్తం 300 వార్డులు ఉండగా 59 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని కోదండరామపురం గ్రామపంచాయతీ నుంచి మచ్చ ముత్తమ్మ, కాల్వపల్లి లో సంద్రపంగు బజారమ్మ, మర్రికుంటలో కరణం భద్రయ్య, రాయినిగూడెంలో గుండు రామాంజి, వెంకట్రాంపురం లో కీసరి వెంకటరమణ, మంగాపురంలో బత్తిని అంజయ్య, అప్పిరెడ్డిగూడెంలో ఎడవెల్లి కమలమ్మ, లక్ష్మీపురం గ్రామంలో కుసుమ నర్సిరెడ్డి సర్పంచులు గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు మంగళవారం తెలిపారు.

## మండలంలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం.




మఠంపల్లి. డిసెంబర్ 09 ప్రభాత వార్త.



మఠంపల్లి మండల వ్యాప్తంగా 29 గ్రామపంచాయతీలు ఉండగా మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి మండలంలోని మట్టపల్లి, కృష్ణ తండా, బాడవ తండా గ్రామపంచాయతీ లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు లు ఏకగ్రీవం చేసుకున్నారు మట్టపల్లి రామిశెట్టి విజయశాంతి అప్పారావు, కృష్ణ తండా బానోతు రమాదేవి శంకర్ నాయక్, బాడవ తండా భూక్య చిరంజీవి ఏకగ్రీవమైన టు ఆయా గ్రామ పంచాయతీల ఎన్నికల అధికారులు తెలిపారు.

## కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 9, ప్రభాత వార్త :

కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పట్టణ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా శెట్టి శ్రీనివాసును నియమిస్తూ నియామక పత్రాలు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు 42 రిజర్వేషన్లు కోరుతూ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఈ నెల 10న నిర్వహించనున్న ధర్నా కార్యక్ర మం లో బీసీ వర్గాలకు చెందిన అన్ని వర్గాల మేధావులు ఉద్య మకారులు పెద్ద ఎత్తున పాల్గొ నాలని పిలుపునిచ్చారు. దేశంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బీసీ సంక్షేమానికి రెండు లక్షల కోట్లు కేటాయించాలన్నారు. ఎస్సీ ఎస్టీ ల మాదిరిగా బీసీలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో పదోన్నతి రిజర్వేషన్ కల్పించాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బొడ్డు గోవిందరావు రావినూతల ఇంది రా, చేపూరి నరసింహచారి, ఓరుగంటి మధు, చిలక రాజు అజయ్ కుమార్, కర్నె కృష్ణ, బండి నాగేశ్వరరావు కొట్టు శేఖర్, నాగమణి, లలిత, సురభి వాణి, కంబాల సీతమ్మ, కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు, మామిడి శ్రీనివాస్ వట్టికూటి శ్రీనివాస్, జక్కుల వెంకటేశ్వర్లు తదితరు లు పాల్గొన్నారు

## ఆంజనేయునికి పంచామృత అభిషేకం

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో ఉన్న అతి పురాతన దేవాలయం శ్రీ ఆది వరాహ లక్ష్మి న ం ని ం వ ా వేణుగోపాల స్వామి ఆలయంలోని క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం మార్గశిర మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున ఆది వరాహలక్ష్మి నరసింహవేణుగోపాల స్వామి ఆలయం లోని మూల విరాట్ కు నిత్యపూజల అనంతరం ఆలయం ఎదుట ఉన్న ఆంజనేయ స్వామికి పంచామృత సుగంధ ద్రవ్య అభిషేకాలు,108 నాగవల్లి దళముల తో అర్చన జరిపారు. అనంతరం వడమాల , పులమాలలతో అలంకరించారు . పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదన గావించారు . అనంతరం ఈ నెల 16 నుంచి జనవరి 16 వరకు దేవాలయంలో జరగనున్న ధనుర్మాసోత్సవాల సంబంధించిన కరపత్రికను ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణ రావు, అర్చకులు శ్రీనివాసచార్యులు, సత్యనారాయణ, భక్తులతో కలిసి ఆవిష్కరించారు. పూజా కార్యక్రమములో ధరావత్ నారాయణ, పింప్లి, ధరావత్ లాల్ సింగ్, సంధ్యా, ములుగు లింగం బాబు, సత్యవతి, వీరేందర్, కమలసన్, వీరమ్మ, మంగమ్మ,సత్యవతి,ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, జి శ్రీనివాస్ రెడ్డి, రమేష్,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

.మొదటి విడత ఎన్నికలు జరగనున్న మండలాల్లో మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ప్రచారం ముగిసింది.

500 మంది సిబ్బందితో మొదటి విడత ఎన్నికలకు ఐదు అంచెల పోలీస్ భద్రత.

ఎన్నికల వేళ తప్పుడు సమాచారం ప్రచారం చేయొద్దు.

సోషల మీడియా పై నిఘా ఉంచాం.

పోలింగ్ కేంద్రాలకు లకు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు తేవొద్దు.

**సూర్యాపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**



జిల్లాలో మొదటి విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న సూర్యాపేట, ఆత్మకూరు, నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి, అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి ఈ ఎనిమిది మండలాలలో మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ప్రచార సమయం ముగిసింది ఎవరు కూడా ఈ సమయం తర్వాత ప్రచారం చేయకూడదు, డబ్బు, మద్యం, బహుమతులు అంటూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దు అని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు కాని వారు ఈ ఎనిమిది మండలాల్లో ఉండకూడదు అని కోరారు. ఎన్నికల నియమావళి పట్ల ఓటు హక్కు పట్ల ఎన్నికల ప్రాముఖ్యత పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాము, ఓటర్లు, అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి అని కోరారు. ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేవారు వరుస క్రమంలో నిల్చుని వారి ఓటును ఉపయోగించుకోవాలి, వృద్ధులకు వికలాంగులకు ఓటు హక్కు ముందుగా వినియోగించుకునే అవకాశం కల్పించాలి. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చెరవద్దు 100 మీటర్ల పరిధిలో ఓటు వేయమని అభ్యార్ధించవద్దు, 200 మీటర్ల పరిధి టెంట్లు ఏర్పాటు చేయొద్దు, కరపత్రాలు పంచడం, గుర్తులు చూపడం లాంటివి చేయొద్దు, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ఇబ్బందులు పెట్టడం ప్రలోభాలు గురి చేయడం లాంటివి చేయవద్దు. అపోహలు సృష్టించకుండా, తప్పుడు సమాచారం ప్రచారం చేయకుండా ఉండాలి, సోషల్ మీడియాపై జిల్లా పోలీస్ శాఖ నిశిత పరిశీలన ఉన్నది, ఎవరైనా ఎన్నికల విధానానికి అటంకం కలిగించేలా ప్రవర్తించిన తప్పుడు సమాచారం ప్రచారం చేసిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే భవిష్యత్తులో ఎన్నికల వచ్చే ప్రతిసారి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. యువత ఆదర్శంగా ఉండాలి ఎస్పీ కోరారు. విజయోత్సవ ర్యాలీలకు బాణాసంచాకు, డీజే లకు అనుమతి లేదు అన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధన విలంగించినట్టయితే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.మొదటి విడత ఎన్నికల జరగనున్న మండలాల్లో 1500 మంది పోలీస్ సిబ్బందితో ఎన్నికలకు ఐదు అంచల పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు, పోలింగ్ బూతుల వద్ద, పోలింగ్ లొకేషన్ ల వద్ద, 100 మీటర్ల పరిధి, 200 మీటర్ల పరిధిలో, స్ట్రైకింగ్ ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారు అన్నారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఆన్లైన్ వెబ్ కాస్టింగ్ ఉంటుంది ఆన్లైన్ ద్వారా ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ ఉంటుంది అన్నారు. సీసీ కెమెరాలు, కెమెరాలతో ఎన్నికలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది అన్నారు.

## ఓటర్లకు, అభ్యర్థులకు సూచనలు

మీ పేరు తాజా ఓటర్ జాబితాలో ఉన్నదా,లేదానిర్ధారించుకోండి,పోలింగ్ సెంటర్ కు సెల్ ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంట ప్రేరేపిత వస్తువు తేవోద్దు, సెల్ఫీలు దిగవద్దు,మీ పోలింగ్ స్టేషన్ వివరాలు ముందుగానే చూసుకోండి,పోలింగ్ రోజున ఎన్నికల సంఘం చూపిని 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఒకటైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురండి,తెలియని వ్యక్తులకు ఓటర్ ౹డీ లేదా ఓటర్ స్లిప్ ఇవ్వొద్దు,రహస్య పద్ధతిలో ఓటు వెయ్యాలి, ఫలానా గుర్తుకు ఓటు వేశానని బయటకు చెప్పవద్దు,కార్యకర్తలు, అభ్యర్థులు ఓటరు స్లిప్స్ పంచవద్దు,పోలింగ్ కేంద్రంలో క్యూలైన్లో నిలబడి మీ యొక్క ఓటు హక్కును వినియోగించుకోండి. సిబ్బంది సూచనలు పాటించాలి,పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేయవద్దు.పోలింగ్ కేంద్రం ఆవరణంలో బయట 100 మీటర్ల దూరం లోపల ఎవరైనా ప్రచారం చేసిన, బెదిరించిన, మభ్యపెట్టిన పోలీసు సిబ్బందికి తెలియజేయండి.వికలాంగులను, వృద్ధులను, మహిళలను గౌరవించండి. వారు త్వరగా ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించండి,వేరొక ఓటరు పేరు మీద ఓటు వేయడానికి ప్రయత్నించడం చట్టరీత్యా నేరం. దీనికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయి,కౌంటర్ కేంద్రాల వద్ద కుమిగోడడం చట్టరీత్యా అనుమతి లేదు అలాంటి వారిపై చర్యలు తీసుకోబడతాయి, కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి తప్పనిసరి,సౌండ్ సిస్టం, బాణాసంచా వినియోగించడానికి అనుమతి లేదు.

## స్వాధీనం, కేసులు

.మూడు విడతల్లో 170 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించాం,గత ఎన్నికల్లో కేసుల్లో ఉన్నవారు, రౌడీలు, పాత నేరస్తులు, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న 1284 మందిని ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగినది.136 కేసుల్లో రూ.9.50 లక్షల విలువైన 1425 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశాం,53 లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేయించాము.

## .. బందోబస్తు సిబ్బంది..

అదనపు ఎస్పీలు 2, డిఎస్పీ లు 8, ఇన్స్పెక్టర్ లు 15 , సబ్ ఇన్స్పెక్టర్ లు 50, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డు కలిపి 1500 మంది. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో, ప్రత్యేక బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ విధుల్లో ౣ ఉంటారు. అని తెలిపారు.

## ఎన్నికలలో విధులకు నియమించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట, డిసెంబర్09, ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా రెండు, మూడవ విడతలలో విధులకు నియమించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో కోరారు.రెండవ విడత అనంతగిరి, చిలుకూరు ,చివ్వేముల, కోదాడ, మోతే, మునగాల, నడిగూడెం, పెన్ పహాడ్ మండలాలలో ఎన్నికలు జరగనున్నాయని, ఇందుకు సంబంధించి అక్కడ విధులు నిర్వహించేందుకు నియమించబడిన ఉద్యోగులు ఈ నెల 7నుండి 10 వరకు ఆయా మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం,చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు .అలాగే మూడవ విడత ఎన్నికలు జరిగే చింతలపాలెం, గరిడేపల్లి, హుజూర్నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, నేరేడుచర్ల, పాలకీడు మండలాల లో విధులు నిర్వహించేందుకు నియమించబడిన ఉద్యోగులు ఈనెల 10,12,13,15 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలకు నియమించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉపయోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి...

నిడమనూరు ప్రభాతవార్త 9 మండలంలోని నిడమనూర్ వెనిగండ్ల, వంకాపురం గ్రామాల్లో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుసంధ్యను, వెనిగండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కొప్పోలు స్వర్ణలత బంక పురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉన్నం పెద్ద వెంకటేశ్వర్లు లను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ పంచాయతీని గెలిపిస్తేనే మండల అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేరెడ్డి వెంకట్ రెడ్డి రాహుల్ రెడ్డి, మేరెడ్డి వెంకట్ బాబు నందికొండమట్టారెడ్డి వివేక్ బాబు,వల్లభ రెడ్డి ఉన్నం చిన్న వీరయ్య, మన్యం శంకర్, మెరుగు మధు, తుకారం, రాయపాటి పేరయ్య, ఉన్నం శీను ఉన్నం సత్యనారాయణ, పోలే డేవిడ్, పోలే రవి, పోలే ఇసాక్ ఆయా గ్రామాల్లో వార్డు మెంబర్లు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ॥నతొలివిడత పోలింగ్


**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

**తొలివిడత ఎన్నికలు జరగనున్న 153 గ్రామపంచాయతీలో 16 గ్రామాలు ఏకగ్రీవం**

**1286 వార్డు స్థానాలకు గాను 243 వార్డు స్థానాలు ఏకగ్రీవం**

**137 సర్పంచి స్థానాలకు 397 మంది బరిలో..**

**తొలి విడత ఎన్నికలు జరగనున్న మండలాల్లో 16 గ్రామాలు ఏకగ్రీవం..**



యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ భాగంగా తొలివిడత ఎన్నికలు జరగనున్న ఆరు మండలాల పరిధిలోని 1503 గ్రామపంచాయతీలో 12 86 వార్డు స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేలా జిల్లా ఎన్నికల అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు ఇందుకు సంబంధించిన నిర్వహణ ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగియడంతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆలేరు మండలంలో 16 గ్రామపంచాయతీలకుగాను ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా మిగిలిన 15 గ్రామ పంచాయతీ స్థానాలకు 49 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. అలాగే 140 వార్డు స్థానాలకు గాను 12 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా మిగిలిన 128 స్థానాల గాను 34 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు .ఆత్మకూరు మండలంలో 23 గ్రామ పంచాయతీల గాను రెండు గ్రామపంచాయతీలు ఏకేగ్రం కాగా మిగిలిన 21 గ్రామపంచాయతీ స్థానాలకుగాను 51 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇదే మండలంలో 192 వార్డు స్థానాలకు గాను 26 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 166 వార్డు స్థానాలకుగాను 378 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు . అదే బొమ్మలరామారం మండలంలో 35 గ్రామ పంచాయతీల గాను నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవ ఎన్నిక కాగా మిగిలిన 31 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల గాను 86 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇదే మండలంలో 284 వార్డు స్థానాలకు గాను 61 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 222 స్థానాలకు గాను 494 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. రాజాపేట మండలంలో 23 గ్రామపంచాయతీలో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రం కాగా మిగిలిన 21 గ్రామపంచాయతీలో గల సర్పంచి ఎన్నికల గాను 63 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు .ఇదే మండలంలో 266 వార్డు స్థానాలకు గాను 23 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా కాగా మిగిలిన 182 వార్డు స్థానాలకు గాను 434 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తుర్కపల్లి మండలంలో 33 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను ఐదు గ్రామపంచాయతీ స్థానాలు ఏకగ్రీవంగా మిగిలిన 28 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు గాను 88 అభ్యర్థులు పోటీ పడుతున్నారు .ఇదే మండలంలో 266వార్డు స్థానాలకు గాను 92 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 173 వార్డు స్థానాలకు గాను 434 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. అదే యాదగిరిగుట్ట మండలంలో 23 గ్రామపంచాయతీ స్థానాలకు గాను రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 21 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల కుగాను 60మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇదే మండలంలో 198 వార్డు స్థానాలకుగాను 29 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 169 వార్డు స్థానాలకు గాను 392 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. తొలివిడత జిల్లా వ్యాప్తంగా 153 గ్రామపంచాయతీ ల్లో సర్పంచ్ ఎన్నికలకుగాను 16 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 137 గ్రామ పంచాయతీలకు గాను 397 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అలాగే 1286 వార్డు స్థానాలకు గాను ఇప్పటివరకు 243 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా మిగిలిన 10 40 వార్డు స్థానాలకు గాను 2436 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364